DATE: 02-08-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 107

పేజీలు - 08
వెల: రూ 5/-

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

మంగళవారం 02 ఆగస్టు, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



దుర్మార్గంగా కేంద్రం తీరు
రాజకీయ లబ్ధి కోసమే ఉపఎన్నిక ప్లాన్ 5లో



మధ్యప్రదేశ్‌లో విషాద ఘటన
ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం 5లో



## ముగిసిన శేషు కుమార్ మహా ప్రస్థానం

శోకసంద్రంలో ఖమ్మం పట్టణం

### అంత్యక్రియలకు హాజరైన అతిరథమహారధులు

ఖమ్మం ఆగస్టు 01 (ప్రజా మంటలు): మూడు దశాబ్దాలుగా విద్యా రంగంలో సూరపనేని శేషు కుమార్ చేసిన సేవల మహా ప్రస్థానం నేటితో ముగిసింది. తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధికార ప్రతినిధి, ఖమ్మం పట్టణంలోని బల్లేపల్లి వద్దనున్న నిర్మలా హైస్కూల్ కరస్పాండెంట్ సూరపనేని శేషు కుమార్ శనివారం గుండె పోటుతో మరణించిన విషయం తెలిసిందే. శేషు కుమార్ అంత్యక్రియలు ఆదివారం ఉదయం జరిగాయి.

ఈ అంత్యక్రియలకు అనేక మంది రాజకీయ ప్రముఖులతో పాటు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, ట్రస్మా రాష్ట్ర సంఘం నాయకులు, ఖమ్మం పట్టణంలోని విఐపిలు, పిల్లల తల్లి దండ్రులు, బంధు మిత్రులు భారీగా తరలివచ్చారు. శనివారమే ఎంపీ నామా నాగేశ్వరరావు నివాళులు అర్పించగా, ఆదివారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శేషు కుమార్ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

ఎంఎల్సీ, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే చంద్ర వెంకట వీరయ్య, ఎంఎల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మధుకాన్ గ్రూప్ డైరెక్టర్ నామా కఅష్ణయ్య, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు భాగం హేమంత్ రావు, సిపిఎం నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, ఎర్రా శ్రీకాంత్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, టిఆర్ఎస్ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, తదితరులు శేషు కుమార్ కు నివాళులు అర్పించారు. ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, కోశాధికారి మిగతా 2లో..

# రైతుబీమా తరహాలో నేతన్నబీమా

80వేల మంది కార్మికులకు లబ్ధి చేకూర్చేలా పథకం

బీమా కోసం రూ.50 కోట్లు కేటాయింపు

7న ప్రారంభిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడి



హైదరాబాద్,అగస్టు 1: ఈనెల 7వ తేదీన నేతన్న బీమా పథకం ప్రారంభిస్తామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఈ సందర్భంగా సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తొలిసారిగా జాతీయ చేనేత దినోత్సవం రోజున నేతన్నలకు బీమా పథకం ప్రారంభిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని సుమారు 80వేల మంది నేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 60 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి నేత కార్మికుడు ఈ పథకానికి అర్హుడన్నారు. ప్రమాదవశాత్తు నేత కార్మికులు మరణిస్తే రూ. 5 లక్షల బీమా పరిహారం వస్తుందన్నారు. నేత కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నేత కార్మికులకు బీమాతో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. నేతన్నల కోసం ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. నేతన్నల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వినూత్న పథకాలను అమలు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు. అందులో భాగంగా చేనేత, మరమగ్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు.. రైతు బీమా తరహాలోనే నేతన్న బీమా పథకాన్ని అమలు చేయనున్నామని చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7న నేతన్న బీమా పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. మిగతా 2లో..



## శర వేగంగా వ్యాపిస్తున్న మంకీపాక్స్

ఢిల్లీలో నమోదైన రెండో కేసు నమోదు

న్యూఢిల్లీ,అగస్టు 1: దేశంలో మంకీపాక్స్ కేసులు చాపకింద నీరులా వ్యాపిస్తుంది. ఇప్పటికే మంకీపాక్స్ కేసులు పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఢిల్లీలో గత వారం తొలి మంకీపాక్స్ కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా, రెండవ మంకీపాక్స్ కేసు వెలుగులోనికి వచ్చింది. ఈ సంఘటనతో ఢిల్లీలో ప్రజలు తీవ్ర భయాందోళనలు గురౌతున్నారు. ఢిల్లీలో నివసిస్తున్న నైజీరియన్‌కు చెందిన 35 ఏళ్ల వ్యక్తికి ఇటీవలి మంకీపాక్స్‌కు మిగతా 2లో..

## రాష్ట్రంలో భారీగా పెరిగిన కరోనా కేసులు

- 771 మందికి కరోనా పాజిటివ్
- గురుకుల పాఠశాలలో కరోనా కలకలం
- 20మందికి పాజిటివ్‌గా నిర్ధారణ
- బాసర ట్రిపుల్ ఐటీలో కరోనా కలకలం
- ఆరుగురు విద్యార్థులకు పాజిటివ్

హైదరాబాద్,అగస్టు1: రోజు రోజూ కరోనా కేసుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. దేశ వ్యాప్తంగా కరోనా రక్కసి మరోసారి విజృంభిస్తుంది. అయితే తాజాగా.. తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 39,320మంది కరోనా పరీక్షలు నిర్వహించగా.. 771 మందికి కరోనా పాజిటివ్ గా నిర్ధారణైంది. హైదరాబాదులో అత్యధికంగా 289 కొత్త కేసులు నమోదు కాగా, రంగారెడ్డి మిగతా 2లో..

## ధరల పెరుగుదలతో సామాన్యులకు ఇక్కట్లు

- ప్రపంచ వ్యాప్తంగా తగ్గిన ధాన్యం దిగుబడులు
- తెలంగాణలో మాత్రం పెరిగిన ధాన్యం పెరుగుదల
- ధరలపై చర్చలో లోక్‌సభలో నామా నాగేశ్వరరావు
- జిల్లాలో నవోదయ విద్యాలయం ఎప్పుడు
- లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీసిన టిఆర్ఎస్

న్యూఢిల్లీ,అగస్టు1: ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని టీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. గోధుమ, బియ్యం. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి తగ్గిందని, కానీ కానీ తెలంగాణలో మిగతా 2లో..

## ఆగస్టులో ఉచిత బియ్యం పంపిణీ

నెలపాటు ఒక్కొక్కరికి 15 కేజీల బియ్యం

హైదరాబాద్,అగస్టు1: రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. ఈ నెల అంటే ఆగస్టులో ఒక్కొక్కరికి 15 కేజీల బియ్యం చొప్పున ఉచితంగా పంపిణీ చేయనుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఆగస్టు 4 నుంచి కార్డుదారులకు మిగతా 2లో..

## దూకుడు పెంచిన తెలంగాణ బిజెపి

చేరికల జాబితతో ఢిల్లీకి వెళ్లిన ఈటల, డీకే అరుణ


నేటినుంచి బండి సంగ్రామయాత్ర



కరీంనగర్,అగస్టు1: ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్లి ఏం చేశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. ఇక్కడ వరదల్లో ప్రజలు మునిగితే అక్కడ ఆయన ఏ గనకార్యం చేశారని మండిపడ్డారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలు సీఎంకు కనపడవా? అని నిలదీశారు. మిగతా 2లో..


## మంత్రి సబిత కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- ముట్టడించేందుకు యత్నించిన విద్యార్థులు
- బాసర విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్
- మంత్రి ఇంద్రకరణ్‌తో వీసీ భేటీ
- మౌళిక సదుపాయాల కల్పనపై చర్చ
- రాష్ట్రంలో వరదలు వదిలి ఢిల్లీలో రాజకీయ మంతనాలా?
- బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులను పట్టించుకోరా
- సిఎం కెసిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



హైదరాబాద్,అగస్టు1: బషీర్‌బాగ్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యాలయం ముందు ఉద్రిక్తత నెలకొంది. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు న్యాయం చేయాలని మంత్రి సబిత కార్యాలయం ముట్టడికి విద్యార్థి సంఘం నాయకులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య కాసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. పలువురు విద్యార్థులను అరెస్ట్ చేశారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ తమ పోరాటం ఆగదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మ సమస్యలను పరిష్కరించాలంటూ నిరాహార దీక్ష చేసిన బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల్లో కొందరు అస్వస్థతకు గురయ్యారు. పి1, పి2కి చెందిన మిగతా 5లో..

## ప్రజానాడి




## స్థిరాస్థి వివాదంలో గొడవలు

- మాదాపూర్‌లో తెల్లవారుజామున కాల్పులు
- కాల్పుల్లో రియల్ వ్యాపారి ఇస్మాయిల్ మృతి
- మరొకరు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స
- దర్యాప్తు చేస్తున్న మాదాపూర్ పోలీసులు

హైదరాబాద్,అగస్టు1: హైదరాబాద్ మాదాపూర్‌లో తెల్లవారుజామున కాల్పులు కలకలం సృష్టించాయి. నిరూస్ సర్కిల్ వద్ద వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. సోమవారం తెల్లవారుజామున 3.50 గంటల సమయంలో ఇస్మాయిల్ అనే వ్యక్తిని ముజీబ్ అనే వ్యక్తి తుపాకీతో కాల్చి చంపాడు. అనంతరం ముజీబ్ బైక్‌పై అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ కాల్పుల్లో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇస్మాయిల్ మృతదేహాన్ని మిగతా 2లో..

## ఉమామహేశ్వరి ఆత్మహత్య!

- ఆరోగ్య సమస్యలతో ఉరేసుకుని మృతి
- ధృవీకరించిన కూతురు దీక్ష
- శవాన్ని పోస్ట్ మార్టమ్ కోసం ఉస్మానియాకు తరలింపు



హైదరాబాద్,అగస్టు1: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నాలుగో కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి ఆత్మహత్యకు పాల్పడ్డరని సమాచారం. ఆమెది సహజ మరణం కాదని పోలీసులు కూడా తెలిపారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో ఉమామహేశ్వరి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. అనారోగ్య సమస్యల కారణంగా కొన్నాళ్లుగా ఆమె తీవ్ర మిగతా 5లో..

బిజెపి వైపు చూస్తున్న కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో

## పలువురు తెరాస నాయకులు

మాజీ ఎమ్మెల్సీ సంతోష్, కోరుట్ల డాక్టర్ బిజేపిలోకి జంప్



కరీంనగర్, పెద్దపల్లి,కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాలకు చెందిన సీయర్ ప్రజాపతిధులు, నాయకులు బిజేపిలో చేరడాుకి అన్నీ ఏర్పాట్లు చేసుకొన్నట్లు తెలుస్తుంది. వరంగల్ జిల్లాకు చెందిన ఉద్యమ నాయకుడు, మేకల, గొర్రెల అభివఅద్ధి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్ కూడా తెరసలో చేరుతున్నట్లు తెలుస్తుంది. ఆయన రాజీనామా చేసినా, పార్టీ పెద్దల నుండి సరియైన స్పందన లేదు ఆయన వాపోయాడు. 22 ఏళ్ల పార్టీలో ఉన్నా, కనీసం అధినేత దర్శనం కూడా మిగతా 5లో..

# పార్లమెంటులో వాయిదాల పర్వం

న్యూఢిల్లీ,అగస్టు1: పార్లమెంటులో వాయిదాల పర్వ కొనసాగుతోంది. సోమవారం విపక్షాల ఆందోళన నేపథ్యంలో రాజ్యసభ, లోక్ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదాపడ్డాయి. ఉదయం 11 గంటలకు రాజ్యసభ ప్రారంభమైనప్పటి నుంచి నిత్యావసరాల ధరలు, జీఎస్టీ రేట్ల పెంపుపై విపక్షాలు ఆందోళనకు దిగాయి. నిత్యావసరాల ధరల పెరుగుదలకు క్లళెం వేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందంటూ నినాదాలు చేశాయి. జీఎస్టీ రేట్ల పెంపు సబబు కాదని పేర్కొన్నాయి. ఇక లోక్ సభ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే.. కామన్వెల్త్ గేమ్స్ లో పతకాలు సాధించిన అ÷-లథెట్లను ప్రశంసిస్తూ స్పీకర్ ఒక సందేశాన్ని చదివి వినిపించారు. ఆ వెంటనే విపక్షాలు నిత్యావసరాల ధరలు, జీఎస్టీ రేట్ల పెంపుపై
గళమెత్తాయి. కార్యకలాపాలకు ఆటంకం కలగడంతో స్పీకర్ లోక్ సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. కాగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం అయినప్పటి నుంచి మొత్తం 27 మంది ఎంపీలు సస్పెన్షన్ కు గురయ్యారు. వీరిలో 23 మంది రాజ్యసభ ఎంపీలు, నలుగురు లోక్ సభ ఎంపీలు ఉన్నారు. లోక్‌సభలో ఎంపీలపై సస్పెన్షన్‌ను ఎత్తివేశారు. నలుగురు కాంగ్రెస్ ఎంపీలపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలన్న తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు. అనంతరం ధరల పెరుగుదల పై సభలో చర్చ ప్రారంభమైంది. సభలోకి ప్లకార్డులు తీసుకురావొద్దని సభ్యులకు స్పీకర్ ఓం బిర్లా సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వీటిని ఆమోదించబోమని అన్నారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని చెప్పారు. సభలో ఆందోళన చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శించినందుకు నలుగురు కాంగ్రెస్ సభ్యులు గతసోమవారం సస్పెండ్ అయ్యారు. మానిక్కం టాగూర్, రమ్య హరిదాస్, టీఎన్ ప్రతాపన్, ఎస్ జ్యోతిమణిలపై సస్పెన్షన్ విధించారు. సమావేశాలు ముగిసేవరకు వీరిపై సస్పెన్షన్ కొనసాగుతుందని సభాపతి ప్రకటించారు. అయితే, తాజాగా వీరి ప్రవర్తనపై కాంగ్రెస్ లోక్‌సభాపక్షనేత అధీర్ రంజన్ చౌదరి వివరణ ఇచ్చారు. సభాపతిని అవమానించాలన్నది సభ్యుల ఉద్దేశం కాదని చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నేత మనీశ్ తివారీ.. దేశంలో 14 నెలల నుంచి ద్రవ్యోల్బణం రెండంకెల పైన ఉందని అన్నారు. ఇది ముప్పై ఏళ్ల గరిష్ఠమని చెప్పారు. వినియోగదారుల ధరల సూచీ.. ఆకాశాన్నంటుతోందని పేర్కొన్నారు. రోజువారీ వినియోగ వస్తువులైన బియ్యం, పెరుగు, పన్నీర్‌పై జీఎస్టీ విధించడాన్ని తప్పుబట్టారు. పెన్సిల్, షార్ప్‌నర్‌లపైనా ప్రభుత్వం పన్ను విధిస్తోందని.. పిల్లలను సైతం విడిచిపెట్టడం లేదని ధ్వజమెత్తారు.మరోవైపు విపక్షాల ఆందోళనలతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ క్రమంలో పలువురు లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను సస్పెండ్ చేశారు. దీంతో సోమవారం సభ రెండు సార్లు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన తర్వాత ధరల పెరుగుదలపై చర్చ చేపట్టారు.సభలో విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సోమవారం ఉదయం అన్ని పార్టీల ఎంపీలతో సమావేశమయ్యారు స్పీకర్ ఓం బిర్లా. సభలో చర్చలు జరగాల్సిన సమయంలో ఆటంకాలు కలిగించటం దేశానికి నష్టం కలుగుతోందన్నారు. సభామర్యాదను అంతా కలిసి కాపాడాలని పిలుపునిచ్చారు. సభలోకి ప్లకార్డులు తీసుకురావొద్దన్నారు. ఈ క్రమంలోనే నలుగురు సభ్యులపై సస్పెన్షన్‌ను ఎత్తివేసేందుకు ప్రతిపాదనను సభ ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. దానిని ఆమోదించింది లోక్‌సభ. తృణమూల్ ఎంపీ కకోలి ఘోష్ దస్తీదార్ లోక్‌సభలో పచ్చి వంకాయను కొరికారు. ధరల పెరుగుదల అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ఆమె ఇలా చేశారు. ధరల పెరుగుదలపై చర్చకు అనుమతించినందుకు థ్యాంక్స్ చెప్పిన ఆమె.. చాలా సమయం తర్వాత ఈ అంశంపై డిబేట్ జరిగిందన్నారు. వంట గ్యాస్ ధరలు బాగా పెరిగిపోయాయని, వంటను ఎలా వండుకోవాలని, మేం పచ్చి కూరగాయలు తినాలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఆమె తన చేతుల్లో ఉన్న పచ్చి వంకాయను కొరికేశారు. పెరిగిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని ఎంపీ దస్తీదార్ డిమాండ్ చేశారు. గడిచిన కొన్ని నెలల్లో ఎల్పీజీ సిలిండర్ ధర నాలుగు సార్లు పెరిగిందని, రూ.600 నుంచి రూ.1100కు పెరిగినట్లు ఆమె చెప్పారు.

దేశ ఆర్థిక వ్యవస్థ అనేక దేశాల కంటే మెరుగ్గా ఉందని, మాద్యంలోకి వెళ్లే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభకు వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అధీర్ రంజన్ చౌధరి అడిగిన ప్రశ్నకు సీతారామన్ బదులిచ్చారు. 'దేశం ఆర్థిక మాంద్యంలోకి వెళ్లే ప్రసక్తే లేదు. బ్లూమ్‌బర్గ్ సర్వే ప్రకారం భారత్‌లో మాంద్యం పరిస్థితులు తలెత్తే అవకాశాలు సున్నా' అని అన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదలైన రోజు నుంచే.. ధరల పెరుగుదల, నిత్యావసరాలపై జీఎస్టీ వంటి అంశాలను లేవనెత్తి విపక్షాలు ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో సభా కార్యకలాపాలు స్తంభించి వాయిదాల పర్వం నడిచింది. ఈ క్రమంలోనే నలుగురు కాంగ్రెస్ ఎంపీలు సస్పెండ్ కావడం, సోమవారం ఆ ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేయడంతో విపక్షాలు కూడా ఆందోళనలపై వెనక్కి తగ్గాయి. దీంతో లోక్‌సభలో ధరల పెరుగుదలపై చర్చ మొదలైంది.

## ఆగస్టులో ఉచిత బియ్యం పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కాగా, కోవిడ్ సంక్షోభంలో అంటే ఏప్రిల్, మే నెలల్లో రేషన్ కార్డు కలిగిన ఒక్కొక్కరికి 5 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కేటాయించినా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆకోటాను ప్రజలకు అందించలేదు. ఇదేకాక, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు అందించే మరో 5 కేజీల బియ్యాన్ని ఉచితంగా అందివ్వకుండా, కిలోకి రూపాయి చొప్పున 6 కిలోలు అందించింది. జూన్ నెలలోనూ ఇలానే పంపిణీ చేసింది. అయితే, అదే నెలలో 23వ తేదీ నుంచి 5 కిలోల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసి ఆశ్చర్యానికి గురి చేసింది. ఏప్రిల్, మే నెలల్లో ఫ్రీగా పంపిణీ చేయని కారణంగా.. జులై నెలలో ఒక్కొక్కరికి10 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఇక తాజాగా, ఈ నెలలో ఒక్కొక్కరికి 15 కిలోల బియ్యాన్ని ఫ్రీగా పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

# తల్లిపాలతోనే బిడ్డలకు ఆరోగ్యం

**అవి వ్యాక్సిన్‌లా పనిచేస్తాయన్న మంత్రి హరీశ్**
**గజ్వేల్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ**
**తల్లులకు అవగాహనతో బుక్ ఆఫ్ ఇండియా'లో రికార్డు**

గజ్వేల్,అగస్టు1: మొదటి గంట తల్లి పాలు బిడ్డకు పట్టిస్తే అది మొదటి టీకాతో సమానం అవుతుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల దినోత్సవానికి గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియం వేదికైంది. పట్టణంలోని తల్లిపాల సొసైటీ, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్, లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ మేధా, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, భవాని పాలి క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి హరీశ్ రావు, డాక్టర్ వాసవచారి సమక్షంలో 500 మంది తల్లులతో పాటు ప్రజలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించి 'బుక్ ఆఫ్ ఇండియా'లో రికార్డు నెలకొల్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు, తల్లికి ఇద్దరికి ఉపయోగం ఉంటుందన్నారు. రోగనిరోధక శక్తి పెంచి బిడ్డను ఆరోగ్యంగా ఉంచుతుందని పేర్కొన్నారు. డబ్బా పాలు వద్దు.. తల్లి పాలు ముద్దు మన నినాదం కావాలని ఆయన సూచించారు.



ఆరోగ్య సమాజాన్ని నిర్మించడంలో ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్ వాడీలది కీలక పాత్ర అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తాయి. సమాజంలో.. తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ వారం పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. తల్లులు పాలు పట్టలేని నవజాత శిశువులకు, తల్లులు మరణించిన శిశువులకు, అనారోగ్యంతో ఉన్న లేదా తగినంత పాలు అందని శిశువులకు.. లేదా తల్లి పాలను తీసుకోలేని శిశువులకు పాలు అందించాలని మదర్ మిల్క్ బ్యాంకులను.. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రారంభించాం. హైదరాబాద్ నీలోఫర్ పిల్లల దవాఖానలో మొట్ట మొదటగా ఏర్పాటు చేశాం. ఇది విజయవంతం కావడంతో వరంగల్, ఖమ్మంలోనూ మదర్ మిల్క్ బ్యాంక్ అందుబాటులోకి తెచ్చామని మంత్రి తెలిపారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంచేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు.

# రైతుబీమా తరహాలో నేతన్నబీమా

మొదటిపేజీ తరువాయి..

బీమా కాలంలో లబ్దిదారులైన చేనేత, మరమగ్గాల కార్మికులు ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా నామినీకి రూ.5 లక్షలు అందచేస్తా మన్నారు. పది రోజుల్లో ఈ మొత్తం ఖాతాలో జమ అవుతుందని చెప్పారు. చేనేత, పవర్ లూమ్ కార్మికుల ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉండొద్దనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. పథకం అమలుకు విడుదల చేశామని తెలిపారు. 60 ఏండ్లలోపు వయస్సున్న చేనేత, మరమగ్గాల కార్మికులు ఈ బీమా పథకానికి అర్హులని చెప్పారు. సుమారు 80 వేల చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న బీమా కవరేజ్ లభిస్తుందన్నారు. అర్హులైన చేనేత, పవర్‌లూమ్ కార్మికులు, అనుబంధ కార్మికులందరికి నేతన్న బీమా పథకాన్ని అమలుచేస్తామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. చేనేత, జౌళి రంగానికి 2016-2017 నుంచి ప్రతి సంవత్సరం



చేనేత, జౌళి శాఖ నోడల్ ఏజెన్సీగా ఉంటుందని మంత్రి కేటీఆర్ అన్నారు. నేతన్న బీమా కోసం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. వార్షిక ప్రీమియం కోసం చేనేత-పవర్ లూమ్ కార్మికులు ఒక్క రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేదని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వమే బీమా ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తుందన్నారు. దీనికోసం రూ.50 కోట్లు కేటాయించామని, ఇప్పటికే రూ.25 కోట్లు రూ.1200.00 కోట్ల చొప్పున కేటాయిస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. చేనేత, జౌళి శాఖ రెగ్యులర్ బ్జడెట్‌కు ఇది అదనమని చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి చేనేత జౌళి శాఖ సాధారణ బ్జడెట్ కింద రూ.55.12 కోట్లను కేటాయించామన్నారు. బలహీన వర్గాల సంక్షేమ బ్జడెట్ కింద స్పెషల్ బ్జడెట్ రూపంలో మరో రూ.400 కోట్లు కూడా కేటాయించామని వెల్లడించారు.

## శర వేగంగా వ్యాపిస్తున్న మంకీపాక్స్

మొదటిపేజీ తరువాయి..

పాజిటివ్‌గా తేలింది. అయితే.. ఇతను ఎలాంటి విదేశీ పర్యటనలు చేయలేదని తెలుస్తోంది. అయిన కూడా వైరస్ ఎలా సోకిందని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దీంతో దేశంలో మొత్తం సోకిన వారి సంఖ్య ఆరుకు చేరుకుందని అధికారిక వర్గాలు సోమవారం తెలిపాయి. నైజీరియన్ జాతీయుడు ఇన్ఫెక్షన్ చికిత్స కోసం నోడల్ ఆసుపత్రి అయిన ఢిల్లీ ప్రభుత్వం నిర్వహించే %ాచీబీూ% హాస్పిటల్‌లో చేరాడు. అతనికి గత ఐదు రోజులుగా బొబ్బలు, జ్వరం ఉన్నాయి. అతని నమూనాలను పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి)కి పంపారు. సోమవారం సాయంత్రం వచ్చిన నివేదిక అతను బాగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆఫ్రికన్ మూలానికి చెందిన ఇద్దరు మంకీపాక్స్ అనుమానిత రోగులు కూడా %ాచీబీూ% ఆసుపత్రిలో చేరారు. ఇప్పటికే మంకీపాక్స్ సోకిన ఒక వ్యక్తి కేరళలో చనిపోయిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా కేరళకు చెందిన మొదటి మంకీపాక్స్ రోగి పూర్తిగా కోలుకున్నాడు. కేరళకు తిరిగి వచ్చి మంకీపాక్స్ లక్షణాలు కనిపించి ఆసుపత్రి పాలైన కొల్లం వాసికి జూలై 14న వ్యాధికి పాజిటివ్‌గా తేలింది. దేశంలో మంకీపాక్స్ తొలి పాజిటివ్ కేసుగా తేలిన 35 ఏళ్ల వ్యక్తి పూర్తిగా కోలుకున్నట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. కొల్లంకు చెందిన వ్యక్తిని త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని ఆమె చెప్పారు. దేశంలోనే మంకీపాక్స్ సోకిన తొలి కేసు కావడంతో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ సూచనల మేరకు 72 గంటల వ్యవధిలో రెండుసార్లు పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. అన్ని నమూనాలు రెండుసార్లు నెగిటివ్‌గా వచ్చాయని ఆమె తెలిపారు. అతడు రోగి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నాడని.. చర్మపు గడ్డలు పూర్తిగా నయమవుతాయని అన్నారు. అతడితో ప్రాథమిక కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న అతని కుటుంబ సభ్యుల పరీక్ష ఫలితాలు కూడా నెగిటివ్‌గా ఉన్నాయని మంత్రి చెప్పారు.

ప్రస్తుతం ఇన్‌ఫెక్షన్‌కు పాజిటివ్‌గా తేలిన మరో ఇద్దరు వ్యక్తుల ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉందని, నివారణ, నిఘా చర్యలు అదేరకంగా కొనసాగుతాయని మంత్రి తెలిపారు. మంకీపాక్స్ వ్యాధికి సంబంధించిన నాలుగు ధృవీకరించబడిన కేసుల్లో కేరళలోనే మూడు ఉన్నాయి. ఇప్పుడు పూర్తిగా కోలుకున్న వ్యక్తి , ఢిల్లీ నుండి ఒకటి ఇప్పటివరకు దేశంలో నివేదించబడ్డాయి.

## రాష్ట్రంలో భారీగా పెరిగిన కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి..

జిల్లాలో 53, పెద్దపల్లి జిల్లాలో 49, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 47, యాదాద్రి భువనగిరి జిల్లాలో 33, కరీంనగర్ జిల్లాలో 31 కేసులు వెల్లడయ్యాయి. అదే సమయంలో 581 మంది కరోనా నుంచి కోలుకున్నారు. కొత్తగా మరణాలేవీ సంభవించలేదు. తెలంగాణలో ఇప్పటివరకు 8,20,617 పాజిటివ్ కేసులు నమోదు కాగా%ా% 8,10,773 మంది కరోనా నుంచి కోలుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 5,733 కరోనా కేసుల యాక్టివ్‌గా ఉన్నాయి. కరోనాతో ఇప్పటిదాకా 4,111 మంది కరోనాతో మృతి చెందారు. ఇదిలా ఉంటే.. మరోవైపు మంకీపాక్స్ రూపంలో మరో వైరస్ ప్రజలపై విరుచుకుపడుతోంది. ప్రజలు మంకీపాక్స్‌పై అవగాహన పెంచుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) వెల్లడించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో కరోనా కలకలం రేపింది. పాఠశాలలో మొత్తం 20మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.

సోమవారం పాఠశాలలో జ్వరంతో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి కరోనా పరీక్షలు చేయగా.. మొదట ముగ్గురికి పాజిటివ్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలో మొత్తం 172మంది విద్యార్థులు, 39 మంది బోధనా, బోధనేతర సిబ్బందికి ర్యాపిడ్ టెస్టులు చేశారు. ఇందులో 16మంది విద్యార్థినులకు, ఇద్దరు జూనియర్ లెక్చరర్లకు, ఇద్దరు బోధనేతర సిబ్బందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పాజిటివ్ వచ్చిన 16మంది విద్యార్థినులను ఇళ్లకు పంపిస్తున్నట్లు ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటీలో కరోనా కలకలం రేగింది. ఆరుగురు విద్యార్థులకు కోవిడ్ సోకింది. వారిని ఐసోలేషన్ లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. మూడు రోజుల క్రితం ఒక విద్యార్థికి కరోనా వచ్చింది. అది ఇతరులకు వ్యాపించింది. దీంతో అధికారులు పరీక్షలు నిర్వహించారు. ఆరుగురికి కోవిడ్ ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో మిగతా విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. అయితే ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు విద్యార్థులకు సూచించారు.

# మధ్యప్రదేశ్‌లో దారుణం

భోపాల్,అగస్టు1: మధ్యప్రదేశ్‌లోని సాగర్‌లో ఒకే సిరంజితో 30 మంది విద్యార్థులకు టీకాలు వేసిన ఘటన మరువకముందే.. ఆ రాష్ట్రంలో మరో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యం వల్ల జరిగిన ఈ సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన షాడోల్ జిల్లాలో జరిగింది. చనిపోయిన ఓ తల్లి మృతదేహానికి వాహనాన్ని సమకూర్చకపోవడం అక్కడి మెడికల్ సిబ్బంది నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. దీంతో చేసేదేం లేక ఆ డెడ్ బాడీని మోటార్ సైకిల్ కు కట్టి 80 కిలో మీటర్ల దూరంలో ఉన్న తమ స్వగ్రామానికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. ప్రైవేటు వాహనానికి రూ. 5000 అడగడంతో.. అంత మొత్తాన్ని చెల్లించుకోలేని స్థితిలో ఉన్న ఆ కుమారులు.. చివరికి తన బైక్ పైనే.. ఆ తల్లి బాడీని తీసుకొని తమ సొంతూరైన గుడారుకు వెళ్లారు. రూ.100 పెట్టి చెక్క పలకలు కొని... దానిపై ఆ తల్లి మృతదేహాన్ని మోటారు సైకిల్ కు కట్టి తీసుకెళ్లే వీడియో ప్రస్తుతం వైరల్ గా మారడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. కాగా తమ తల్లి చికిత్స కోసం అనుపూర్ జిల్లా నుండి షాడోల్ మెడికల్ కాలేజీకి వచ్చామని... సరైన సమయంలో వైద్యం అందకపోవడంతోనే తమ తల్లి చనిపోయిందని వారు వాపోయారు. కనీసం ఆమె మృతదేహాన్ని తరలించడానికి కూడా వాహనాన్ని ఏర్పాటు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఛాతీ నొప్పితో బాధపడుతున్న తమ తల్లిని జిల్లా ఆస్పత్రిలో చేర్చామని... పరిస్థితి విషమించడంతో వైద్య కళాశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిందని నిట్టూర్చారు. తన తల్లి మృతికి జిల్లా ఆసుపత్రి నర్సులు, మెడికల్ ఆసుపత్రి యాజమాన్యమే కారణమని ఆ కుమారులు ఆరోపించారు.

## ధరల పెరుగుదలతో సామాన్యులకు ఇక్కట్లు


మొదటిపేజీ తరువాయి..

వంద శాతం పెరిగిందన్నారు. టీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు ఇవాళ లోక్‌సభలో మాట్లాడారు.ధరల పెరుగుదల అంశంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వంద శాతం ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందన్నారు. ఎరువులపై మరింత భారం పెంచినట్లు కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. వంటగ్యాస్ ధర వెయ్యి దాటిందని, పేదలు ఎలా బ్రతుకుతారని ఆయన అడిగారు. ధరల పెరుగుదల వల్ల పేదలు మరింత పేదలుగా మారుతున్నారని అన్నారు. ధరలు పెరగలేదని ప్రభుత్వం సభలో చెప్పడం సరిగాలేదన్నారు. ప్రపంచవ్యాప్తంగా గోధుమ ఉత్పత్తి ఒక శాతం తగ్గిందని, దేశంలో ఉత్పత్తి మాత్రం బాగుందన్నారు. రైస్ కూడా ప్రపంచవ్యాప్తంగా 0.5 శాతం ఉత్పత్తి తగ్గిందన్నారు. కానీ దేశంలో బియ్యం ఉత్పత్తి వంద శాతం పెరిగిందని, తెలంగాణ రాష్ట్రం నుంచే ఆ పెంపు జరిగిందని ఎంపీ నామా నాగేశ్వరరావు తెలిపారు. వందశాతం రైస్ ఉత్పత్తి పెరిగినా, దాన్ని కేంద్ర ప్రభుత్వం కొనడంలేదన్నారు. రైతుల నుంచి బియ్యం కొనకపోవడం వల్లే, తెలంగాణ రైతులు చింతిస్తున్నారని నామా ఆరోపించారు. రైతులు దుఃఖిస్తున్నారని అన్నారు. దేశంలో అన్నం పెట్టే శక్తి రైతులకు మాత్రమే ఉందన్నారు. తెలంగాణలో కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేస్తారంటూ టీఆర్ఎస్ ఎంపీలు కేంద్రాన్ని ప్రశ్నించారు. జిల్లాకు ఒక నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని నవోదయ చట్టంలో ఉన్నా.. కానీ వాటిని అమలు చేయడంలేదంటూ నిలదీశారు. తెలంగాణలో 33 జిల్లాలు ఉన్నాయని, అయితే కేవలం తొమ్మిది నవోదయ విద్యాలయాలు మాత్రమే ఏర్పాటు చేశారని ఎంపీలు కేంద్రానికి గుర్తు చేశారు. సోమవారం లోక్‌సభలో టీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్, మాలోతు కవిత, వెంకటేశ్ నేత, పసునూరి దయాకర్, గడ్డం రంజిత్ రెడ్డి కొత్త నవోదయాల ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయాలపై కేంద్రాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణలో 2014 మే చివరి నాటికి ఉన్న జిల్లాల్లో మాత్రమే జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేశామని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణదేవి లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. కొత్త నవోదయల ఏర్పాటు అనేది నిరంతర పక్రియ అని, నిధుల లభ్యత ఆధారంగా కొత్త జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో 35 కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయని, వాటిలో 1467 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారని వీటిల్లో 36,731 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. తెలంగాణలోని 35 కేంద్రీయ విద్యాలయాల్లో 26 శాశ్వత భవనాల్లో ఉన్నాయని తెలిపారు. మిగిలినవి అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు.

# దూకుడు పెంచిన తెలంగాణ బిజెపి

మొదటిపేజీ తరువాయి..

బాసరలో కావాలనే ఫుడ్ పాయిజన్ చేసినట్టు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబం ఆ ఫుడ్ తింటుందా? అని ప్రశ్నించారు. కార్పొరేట్ కాలేజీల్లో టీఆర్ఎస్ నేతలకు పార్ట్‌నర్ షిప్‌ఉందని ఆరోపించారు. టీఆర్ఎస్ పాలనలో అవినీతి ఎక్కువ అయ్యిందని బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మరోవైపు బండి సంజయ్ పాదయాత్ర.. పార్టీలోకి చేరికలతో తెలంగాణలో బీజేపీ దూకుడు పెంచింది. ఇప్పటికే జిల్లాల వారీగా బీజేపీలో చేరు వారి జాబితాను చేరికల కమిటీ సిద్ధం చేసింది. ఇందులో పలువురు టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఉన్నట్లు సమాచారం. బీజేపీలో చేరేవారి లిస్ట్‌ను పార్టీ హైకమాండ్‌కు చేరికల కమిటీ కన్వీనర్ ఈటల రాజేందర్, పార్టీ ముఖ్యనేత డీకే అరుణ అందజేయనున్నారు. ఈ మేరకు ఇద్దరు నేతలు ఢిల్లీ వెళ్లారు. పార్టీ జాతీయ నేతల అనుమతి రాగానే ఆపరేషన్ ఆకర్ష్‌ను భారీ స్థాయిలో



తెరతీయనున్నారు. ÷ారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభించనున్నారు. మంగళవారం నుంచి నిర్వహించే పాదయాత్ర సందర్భంగా నేడు మహాశక్తి అమ్మవారి ఆలయంలో ఆయన అమ్మవారి ఆశీస్సులు తీసుకోనున్నారు. మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర ఆగస్టు 2న యాదగిరిగుట్ట నుంచి ప్రారంభమై 26వ తేదీన హన్మకొండ భద్రకాళి అమ్మవారి ఆలయం దగ్గర ముగియనుంది. 24 రోజుల పాటు 125 గ్రామాల మీదుగా 325 కిలోమీటర్ల మేర బండి సంజయ్ పాదయాత్ర కొనసాగనుంది. ఆలేరు, భువనగిరి, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట, పరకాల, వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్ నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపట్టనున్నారు.

## స్థిరాస్థి వివాదంలో గొడవలు

మొదటిపేజీ తరువాయి..

పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. క్షతగాత్రుడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే హైదరాబాద్ మాదాపూర్ కాల్పుల కేసులో కొత్త కోణం వెలుగు చూసింది. తాడ్‌బండ్‌లోని 250 గజాల భూమి విషయంలో వివాదం చోటు చేసుకుంది. ఈ భూమిని కొన్నాళ్ల క్రితమే మహ్మద్ పేరుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇస్మాయిల్ గిఫ్ట్ డీడ్ చేశాడు. వివాద పరిష్కారం కోసం ఇస్మాయిల్‌ను మహ్మద్ మాదాపూర్‌కు పిలిచాడు. ఇస్మాయిల్, మహ్మద్ మాట్లాడుతుండగా జిలానీ కాల్పులు జరిపాడు. ఇస్మాయిల్‌పై కంట్రీమేడ్ వెపన్ తో 6 రౌండ్ల కాల్పులు జరిపాడు. ఘటనలో ఇస్మాయిల్ మృతి చెందగా.. అతనితో పాటు ఉన్న జహంగీర్‌కు గాయాలయ్యాయి. మహ్మద్‌కు జిలానీ రైట్ హ్యాండ్‌గా ఉన్నాడని తెలుస్తోంది. ఈ ఘటనపై జహంగీర్ మాట్లాడుతూ.. మహ్మద్-ఇస్మాయిల్ మధ్య భూ వివాదం ఉంది. గతరాత్రి మహ్మద్ కాల్ చేశాడు. మాదాపూర్‌కు నేను, ఇస్మాయిల్, అక్బర్ వెళ్లాం. మహ్మద్, ఇస్మాయిల్ కలిసి చాలా సేపు మాట్లాడుకున్నారు. ఇస్మాయిల్‌పై ఒక్కసారిగా ఫైర్ ఓపెన్ చేశారు. అడ్డుకునేందుకు వెళ్తే నాపై జిలానీ కాల్పులు జరిపాడని వెల్లడించాడు. అయితే తెల్లవారు జాముప రియల్ ఎస్టేట్ వివాదంలో ఇరు వర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో ఒకరు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. నీరూస్ సిగ్నల్ వద్ద దుండగులు కాల్పులు జరిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇస్మాయిల్‌ను దారుణంగా హతమార్చిన ఘటన తీవ్ర సంచలనం రేపింది. ఇస్మాయిల్‌పై పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపారు. ఇస్మాయిల్‌తో పాటు మరో వ్యక్తి జహంగీర్‌పై సైతం కాల్పులు జరిపారు. ఇస్మాయిల్ మృతి చెందగా... జహంగీర్ పరిస్థితి విషమంగా ఉంది. రియల్ ఎస్టేట్ వివాదమే కాల్పులకు కారణంగా తెలుస్తోంది. ఇస్మాయిల్, జహంగీర్, మహ్మద్ అనే ముగ్గురు వ్యక్తుల మధ్య రియల్ ఎస్టేట్ వివాదం కొంతకాలంగా నడుస్తోంది. వివాదాన్ని పరిష్కరించుకునేందుకు మహ్మద్ వారిద్దరినీ నీరూస్ దగ్గరికి పిలిచాడు. వీరి మధ్య కొంతసేపు చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. చర్చలు జరుగు తుండగానే మహ్మద్ ఫైరింగ్ ఓపెన్ చేసినట్టు సమాచారం. ఇస్మాయిల్ పక్కన ఉన్నవారిని చెదర గొట్టేందుకు.. మరో వెపన్‌తో జిలానీ అనే వ్యక్తి సైతం మహ్మద్‌కు మద్దతుగా కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. ఇద్దరిపై కాల్పులు జరిపిన అనంతరం మహ్మద్, జిలానీ అక్కడి నుంచి పారిపోయారు. తీవ్రగాయాలపాలైన ఇస్మాయిల్‌ను అతని మిత్రులు ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. జహంగీర్‌కు చికిత్స జరుగుతోంది. స్థిరాస్తి గొడవల వల్లే ఈ హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కాగా, ఘటనా స్థలంలో మొత్తం ఐదుగురు ఉన్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఇస్మాయిల్, ముజీబ్ సహా మిగతా వారంతా పాతబస్తీకి చెందినవారిగా గుర్తించారు.

## అఖండ హరినామ సంకీర్తనము, నాద బ్రహ్మ యజ్ఞము



**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని బాణాపురం హనుమాన్ దేవాలయంలో 67 సంవత్సరాలుగా హరే రామ హరే కృష్ణ భజన తాళ సప్తాహం ప్రతి సంవత్సరం ఏడు రోజులు హరినామ సంకీర్తనం మారు మ్రోగుతుంది. శ్రావణ శుక్ల పంచమి ఆగస్టు 2 మంగళవారం 9 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రతి రోజు హవనంలో కూర్చునేవారు ఉచితంగా పాల్గొనవల్సిందిగా దేవాలయ కమిటీ నిర్ణయించిందని బాణపురం దేవాలయ చైర్మన్ విజయ్ కుమార్ బజాజ్ తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆయన తెలిపారు.

## ఎంపీ బాపురావ్ అరెస్ట్ అప్రజాస్వామికం

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణహరి**

**జగిత్యాల ఆగస్టు 01 (ప్రజామంటలు):** బాసర ట్రిపుల్ ఐటిలోని విద్యార్థుల



సమస్యలను తెలుసుకొనేందుకు పోతున్న ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావును అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీజేపీ జగిత్యాల జిల్లా అద్యక్షులు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి అన్నారు. సోమవారం స్థానిక నివాసంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యంతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణహరి, మర్రిపెల్లి సత్యంలు మాట్లాడుతూ బాధ్యత కలిగిన ఎంపీగా ట్రిపుల్ ఐటిలోని విద్యార్థుల సమస్యలను, ఇబ్బందులను తెలుసుకోవడానికి సోయం బాపురావ్ వెల్లాడన్నారు. పోలీసులు అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిదర్శనమన్నారు. విద్యార్థులకు ముక్కపట్టిన బియ్యం, సరియైన భోజనం లేదని, దొడ్డు బియ్యం అన్నం పెట్టడం దుర్మార్గమన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో సన్న బియ్యం పెడతామని ప్రకటించిన త్రిపుల్ ఐటి లోని సంఘటన ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మెస్ కాంట్రాక్టును రద్దుచేసి కొత్త కాంట్రాక్టులను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. బాసరలోని ట్రిపుల్ ఐటి లో జరిగిన ప్రభుత్వం పూర్తిస్తాయి విచారణ జరిపించాలని ఫుల్ టైమ్ వైస్ ఛాన్సలర్ ను నియమించి విద్యార్థుల సమస్యలను తొలగించాలని లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను చేపడతామని కృష్ణహరి, సత్యంలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ బెజ్జరపు ప్రవీణ్, నాయకులు జున్ను రాజేందర్, చాడ రాజేందర్ రావులు ఉన్నారు.



జగిత్యాలా జిల్లా కేంద్రం అరవింద్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. వీరి వెంట పాల్గొన్న కౌన్సిలర్ వొల్లెపు రేణుక. ఎస్ఐ బాలె ఎల్లం, నాయకులు మొగిలి, వార్డ్ ప్రజలు



హైదరాబాద్ లో మున్సిపల్ ఇంజినీర్ ఇన్ చీఫ్ శ్రీధర్ ను వారి కార్యాలయంలో కలిసి జగిత్యాల మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పలు విభాగాల్లో ఇంజినీర్ అధికారుల కొరత ఉందని వాటిని వెనువెంటనే నియామక ప్రక్రియ చేపట్టాలని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట ఉన్న నాయకులు భోగ ప్రవీణ్.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు 'తొలిమెట్టు' లో పట్టు ఉండేలా శిక్షణ



**భీమదేవరపల్లి ఆగస్ట్ 01 (ప్రజామంటలు):** ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులు తెలుగు, ఇంగ్లీష్ లలో వెనుకబడి పోతున్నారని, గణితమంటే వణికిపోతున్నారని పలు సర్వేలు తేల్చిన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. 1 నుంచి 5 తరగతుల విద్యార్థుల్లో ప్రమాణాలు పెంచేందుకు, అభ్యసన మెలకువలు అభివృద్ధి చేసేందుకు "తొలిమెట్టు' (ఫండమెంటల్ లిటరసీ మరియు న్యుమరసీ) కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మొదలు కానుందని మండల విద్యాధికారి అప్పని వెంకటేశ్వరరావు తెలిపారు. తొలిమెట్టులో భాగంగా సోమవారం భీమదేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా పరిశీలకులు పూర్ణచందర్ తెలిపారు. కోర్స్ డైరెక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ, ఆగస్ట్ 15 న, ప్రారంభమై మార్చ్ 2023 వరకు కొనసాగుతుందని తెలిపారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-8 విజయవంతం

- **జిల్లా లో 35 మంది బాల కార్మికులకు విముక్తి**
- **జిల్లా అదనపు ఎస్పీ రూపేష్**

**జగిత్యాల ఆగస్టు 01 (ప్రజామంటలు):** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్- ఇన్స్ పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగింది ఇందులో భాగంగా ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్-8 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 35 మంది బాల కార్మికులను గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చి సంబదిత యజమన్యాలపై కేసులు నమోదుచేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.... బాలల



హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుంది అని అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు అని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ 8 బృందం వారు సీసీఎస్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, డీసీపీవో హరీష్, డిడబ్ల్యూఓ నరేష్, ఎస్.ఐ. లు సుధీర్ రావు, రహీమ్, రవీందర్, ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్, లేబర్ డిపార్ట్మెంట్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అండ్ టీం, మరియు పోలీసు శాఖతో కలిసి కృషి చేసిన వివిధ శాఖల అధికారులను అదనపు ఎస్పీ అభినందించారు.

## వ్యవసాయ కూలీలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**బికెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

చిగురుమామిడి ఆగస్టు 01 (ప్రజామంటలు): దేశ వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కూలీలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆగస్టు 1 దేశవ్యాప్త నిరసన దినాన్ని పురస్కరించుకుని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్, వెంకటరెడ్డి మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, వ్యవసాయ కూలీలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సాగు భూమి ఇవ్వాలని అలాగే కూలీలకు ఉచిత వైద్యంతో పాటు వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని,కూలీలకు శ్రమకు తగ్గ కూలీ ఇవ్వాలని, ఉపాధి కూలీల మధ్య కుల విభజన నిలిపి వేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందని, ఉపాధిహామీ కూలీల బిల్లులను చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు శ్రమకు తగిన ఫలితం ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని, వ్యవసాయ కూలీలకు, ఉపాధి కూలీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బికేయంయు జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, ఎఐడబ్ల్యాయు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు రాయికంటి శ్రీనివాస్, వడ్ల రాజు,




సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, నాయకులు గిట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం, నాయకులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కూన రవిందర్, దరిపెల్లి అంకుస్, పిట్టల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల వేలిముద్రలు సేకరణ

- **అభ్యర్థులు చేతి వేళ్లకు మెహేంది, టాటూలు లేకుండా చూసుకోవడం తప్పనిసరి**
- **ఎస్.ఐ. ప్రిలిమినరీ పరీక్ష కు సంబదించి ఏర్పాట్లు పూర్తి**
- **జిల్లా అదనపు ఎస్పీ రూపేష్ ఐపీఎస్**

**జగిత్యాల ఆగష్టు 01 (ప్రజామంటలు):** ఈ నెల 07-08-2022 ఆదివారం జరుగు ఎస్.ఐ. ప్రిలిమినరీ పరీక్ష ఉన్నందున జిల్లా అదనపు ఎస్పీ రూపేష్ ఆధ్వర్యంలో జిల్లా పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్స్ ఇన్విజిలేటర్స్, బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్స్ పోలీసు





అసిస్టెంట్స్, లకు శిక్షణా కార్యక్రమంను స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ నందు నిర్వహించడం జరిగింది. జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.... బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు బయోమెట్రిక్ పై శిక్షణ పొందిన కానిస్టేబుళ్లను అదనముగా కేటాయించడం జరుగుతుందని పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి టెక్నికల్ ప్రాబ్లం లేకుండా చూడాలని సూచించారు. బయోమెట్రిక్ లో ఫింగర్ ప్రింట్ రాని అభ్యర్థులకు మ్యాన్ వెల్ ఫింగర్ ప్రింట్ టెక్నీషియన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపినారు. అభ్యర్థులు బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్స్ ను రిక్రూట్మెంట్ పూర్తయ్యేలోపు తొమ్మిది సార్లు తీసుకోవడం జరుగుతుందని కావున ఎలాంటి మిస్టేక్స్ లేకుండా చూసుకోవాలని బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల కు సూచించారు. అధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని అన్నారు. జిల్లాలో మొత్తం 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని 3432 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు అవతరని తెలిపినారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించబడే ఈ రాత పరీక్షను సజావు నిర్వహించేందుకు పోలీసు శాఖా తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తిచేసమని రాత పరీక్షను సజావు కోనసాగేందుకు ప్రతి ఒక్కరు చోరవ చూపాలని సూచించారు. జిల్లా అదనపు ఎస్పీ రూపేష్ ఐపిఎస్ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులు చేతి వేళ్లకు మెహేంది, టాటూలు లేకుండా చూసుకోవడం తప్పనిసరి అభ్యర్థులు సెల్ఫోన్, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైస్, చేతి గడియారం, క్యాలిక్యులేటర్, వాలెట్ పర్స్, నోట్స్, చార్జ్ రికార్డ్స్ పరికరాలు, కాలి పేపర్లను, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకవెళ్ళకూడదు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల వేలిముద్రలు మరియు ఫోటోలను పరీక్ష గదిలో తీయబడుతుంది. ఎవరైనా ఒకరి బదులు మరోకరూ పరీక్ష రాయాటానికి ప్రయత్నిస్తే సులువుగా పట్టుబడుతారు. అట్టివారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడుతాయి. డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లో నిర్దేశిత స్థలంలో అభ్యర్థి ఫోటోను అతికించుకొని తీసుకురావాలి దరఖాస్తు చేసిన సమయంలో డిజిటల్ కాపీలో ఉంచినటువంటి ఫోటోనే తిరిగి వినియోగించడం ఉత్తమం. ఫోటో లేకుండా పరీక్షా కేంద్రానికి అనుమతించరు. పరీక్ష సమయం ఉదయం 10: 00 గంటలకు ప్రారంభం జరగడంతో గంట ముందే కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుంది. కావున అభ్యర్థులు నిర్ధేశించిన సమయానకి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్షా కేంద్రం లోనికి అనుమతించడం జరగదు. అభ్యర్థులు ఒకరోజు ముందుగానే వెళ్ళి పరీక్షా కేంద్రాన్ని చూసుకోవడం ఉత్తమం. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు బ్లాక్ లేదా బ్లూ పెన్స్ మాత్రమే లోనికి తీసుకెళ్లాలి. ఓఎంఆర్ షీట్లపై అనవసర గుర్తులు మతసంబంధ అంశాలు లాంటివి రాస్తే మాల్ ప్రాక్టీస్గా పరిగణిస్తారు. పరీక్షలో నెగిటివ్ మార్కునందున అభ్యర్థులను జాగ్రత్తగా సమాధానం చేయాల్సి ఉంటుంది. ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, ఐ.టి. కోర్ ఇన్స్పెక్టర్ సరిలాల్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజు ఐ.టి. కోర్ ఎస్సై దినేష్, ఐటి కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షకొండలో గ్రామ సభ

**ఇబ్రహీంపట్నం ఆగష్టు 01 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వర్షకొండ గ్రామంలో సర్పంచ్ దొంతుల శ్యామల ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఇట్టి సమావేశంలో వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామపంచాయతీ ద్వారా తీసుకున్న చర్యల గురించి వివరించడం జరిగింది, మరియు ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాల్సిందిగా కోరడం జరిగింది. 6 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల పిల్లలతో కూడిన బాల సంఘం, మరియు 11 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాల పిల్లలతో కూడిన బాల సంఘం ఏర్పాటు చెయ్యాలి, మరియు గ్రామంలోని ప్రతి పిల్లవాడికి విద్యను అందించడం, బడి మానేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించడం, బాల్య వివాహాలు జరగకుండా చూడడం, చదువుకునే పిల్లలను బాలకార్మికులుగా మారకుండా చదువుకునే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలి. పిల్లలపై లైంగిక వేధింపులు జరగకుండా పర్యవేక్షించే బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం, ఎంపీటీసీ పొనకంటి చిన్న వెంకటి, ఉప సర్పంచ్ మంగలిపల్లి లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్, వార్డ్ మెంబర్స్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్స్, మహిళా సంఘ సభ్యులు, సిఎ లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బిజ్జల నవీన్ కుమార్ గుప్తా పుట్టినరోజు

**అల్పాహారం అందజేత**

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** జనగామ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ బిజ్జల నవీన్ కుమార్ గుప్తా పుట్టిన రోజు సందర్భంగా జనగామ పట్టణ యువజన యూత్ అధ్యక్షుడు తాడూరి సంతోష్ రాజు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆద్వర్యంలో పట్టణంలో నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు అభాగ్యులకు, చిన్న పిల్లలకు అంబేద్కర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద నివసిస్తున్న కుటుంబాలకు అల్పాహారం అందజేశారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి, ముఖ్య సలహా దారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.



## జనగామలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ఆటో డ్రైవర్స్ అండ్ యూనియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రపంచ ఆటో



కార్మికుల దినోత్సవం సోమవారం నాడు నిర్వహించారు. జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద ప్రశాంత్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు జేరుపోతుల కుమార్ హాజరై స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ....ప్రపంచ ఆటో కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆటో కార్మికులకు హెల్త్ కార్డులు, పెన్షన్లు ఇచ్చి కార్పొరేషన్ ఎర్పాటు చేయాలని, ఆటోల అడ్డాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాల్దే శ్రీశైలం, అధ్యక్షులు నల్ల మల్లయ్య, ఎండి సయ్యద్, మచ్చ శ్రీనివాస్, ఎండి ఫయాజ్, జెన్నే మహేష్, గంగాధర సురేష్, నూకల కొమురయ్య, కడకంచి గట్టయ్య, వివిధ అడ్డాల డ్రైవర్లు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవలు అందించడమే

**లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్, వాసవి గాలక్సీ క్లబ్స్ ల లక్ష్యం**

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** అవసరార్దులకు నిస్వార్థ



సేవలు అందిచడమే లయన్స్ క్లబ్ ల లక్ష్యం కావాలని లయన్స్ క్లబ్ అఫ్ జనగామ డైమండ్స్ అధ్యక్షుడు లయన్ గందే వేణు సూచించారు. లయన్స్ క్లబ్ అఫ్ జనగామ డైమండ్స్ కార్యదర్శి లయన్ బిజ్జాల నవీన్ పుట్టిన రోజు సందర్బముగా స్తానిక రైల్వే స్టేషన్ దగ్గర దాదాపుగా 100 మందికి అన్నదానం. స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పిల్లలకు పాఠ్య పుస్తకాలు అందజేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అడ్మినిస్ట్రేటర్ లయన్ చంద్రగిరి ప్రసాద్ గారు మాట్లాడుతూ.... లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ వారు ఎనలేని సేవ కార్యక్రమాలు చేస్తుంటారని, జిల్లాలో మంచి పేరు వుందని, అవసరార్థులను ఆదుకోవడమే వారి లక్ష్యమని సేవా రంగములో ముందు వరుసలో ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమములో డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, అధ్యక్షుడు గంధే వేణు, కోశాధికారి జెండా సాంబశివరావు, రీజియన్ చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్, పూర్వ అధ్యక్షులు, ఎల్.సి.ఐ.ఎఫ్. కోఆర్డినేట్ మెంబర్ లయన్ గట్టు శ్రీనివాస్, పులిగిళ్ళ సంజయ్, చిర్రా సందీప్ రెడ్డి, చిదురాల బాబు, చందా సతీష్ పాల్గొన్నారు.

## సినారె సాహితీ పురస్కారం అందుకున్న కవి, రచయిత తిప్పారపు సుధాకర్

**లింగాల ఘనపురం ఆగస్టు 01 (ప్రజామంటలు):** సాహితీ కళా సేవా సమితి ఆధ్వర్యంలో పద్మభూషణ్ డాక్టర్ సి నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా సినీ సంగీత విభావరి సినారే సాహితీ పురస్కారాల ప్రధానోత్సవం తెలంగాణ సార్వసత పరిషత్ హ్యాబిట్స్ హైదరాబాద్ లో లింగాలఘణపురం మండలం, కళ్లెం గ్రామానికి చెందిన కవి, రచయిత తిప్పారపు సుధాకర్ సినారె సాహితీ పురస్కారం అందుకున్నారు. ఈఅవార్డును సుధాకర్ ట్యాగ్ లైన్ కింగ్ అలపాటి దైవాజ్ఞ శర్మ, ప్రముఖ పరిశోధకులు రచయిత శ్రీ కావూరి బుల్లితెర నటి శ్రీమతి జ్యోతి చేతుల మీదుగా అవార్డు




అందుకున్నారు. ఈ సందర్భంగా తిప్పారపు సుధాకర్ మాట్లాడుతూ సుప్రసిద్ధ తెలుగు కవి, సాహితీవేత్త తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలందించిన విశ్వంభరుడు జ్ఞానపీఠ పురస్కార గ్రహీత పద్మభూషణ్ డా,, సి నారాయణ రెడ్డి (సినారే) జన్మదినం సందర్భంగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈఅవార్డు నాలో మరింత బాధ్యతను పెంచిందని ఆయన స్ఫూర్తితో అనేక పాటలు రచించి సాహితీ ప్రపంచంలో నా స్థాయిలో నేను శ్రమిస్తానని తెలిపారు. ప్రోత్సహిస్తూ ఎదుగుదలకు సహకరిస్తున్న వారందరికి ధన్యవాదాలు తెలిపారు. సుధాకర్ కి అవార్డు రావడం పట్ల ఎమ్మెస్పీ మండల నాయకులు అంతగల్ల మధు మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ఎన్నో అవార్డులు పొందాలని సినీ సాహిత్య ప్రపంచంలో పేరు ప్రఖ్యాతలు పొంది మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## మధ్యప్రదేశ్‌లో విషాద ఘటన

**ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం**
**10 మంది మృతి.. పలువురికి గాయాలు**

జబల్‌పూర్,అగస్టు1: సాధారణంగా అగ్ని ప్రమాదాలు ఎండాలకాలంలో ఎక్కువగా చోటు చేసుకుంటాయి. కానీ వానాకాలంలోనూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఎందరో తమ ప్రాణాలు కోల్పోతున్నారు. లక్షలాది రూపాయల ఆస్తి నష్టం జరుగుతోంది. ఇక తాజాగా మధ్యప్రదేశ్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జబల్‌పూర్ న్యూలైఫ్ ఆస్పత్రిలో భారీగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 10 మంది మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద విషయాన్ని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని



మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేశారు.అయితే ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్‌తో జరిగిందా..? ఇంకేదైనా కారణంగా జరిగిందా అనే విషయంపై ఆరా తీస్తున్నారు పోలీసులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం జరగడంతో ఒక్కసారిగా భయాందోళన నెలకొంది. అక్కడి నుంచి పరుగులు తీశారు. అయితే ముందు ఏడుగురు మృతి చెందగా, తర్వాత పది మందికి చేరింది. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## దుర్మార్గంగా కేంద్రం తీరు

### రాజకీయ లబ్ది కోసమే ఉపఎన్నిక ప్లాన్

### మంత్రి హరీష్‌రావు మండిపాటు

### మెదక్‌లో ఎరువుల రేక్ పాయింట్ ప్రారంభం



మెదక్,అగస్టు1:కేంద్ర ప్రభుత్వం తీరుపై వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. అధికార దాహం , రాజకీయ లబ్ది కోసమే కేంద్రం ఉప ఎన్నికలు తెస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గతంలో తాము ఉప ఎన్నికలు తెస్తే.. బీజేపీ ఇప్పుడు ఎందుకు తెస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. మునుగోడు విషయంలో చేస్తున్న ప్రయత్నాలను ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. ఐటీఐఆర్ ను రద్దు చేసిన కేంద్రం కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వడం లేదని, ఉపాధి హామీ పథకాన్ని కూడా రద్దు చేసే ప్రయత్నం చేస్తోందని హరీష్ రావు ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరినా పట్టించుకోవడం లేదని వాపోయారు. అంతకు ముందు మెదక్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో కొత్త ఎరువుల రెక్ పాయింట్‌ను మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి హరీష్ రావు ప్రారంభించారు. మెదక్ లో రెక్ పాయింట్ దశాబ్దాల కల అన్న ఆయన.. రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల వాటా కేటాయించినందుకే మెదక్ కు రైలు వచ్చిందని అన్నారు. గతంలో ఎరువుల కోసం సనత్ నగర్ వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ ఇబ్బంది తప్పిందని అన్నారు. దేశంలో రైతుల కోసం ఎక్కవ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మూడుసార్లు ప్రాతినిధ్యం వహించిన గుజరాత్ లో కూడా ఇన్ని పథకాలు లేవని అన్నారు. మెదక్ కు రైల్వే లైన్ తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు చూసి కర్నాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలను తెలంగాణలో కలపమని కోరుతు న్నారని నిరంజన్ రెడ్డి చెప్పారు. ప్రధాని సొంత రాష్ట్రంలో ఫసల్ బీమాపథకం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులు పండించిన పంట కొనేందుకు కూడా కేంద్రం ఇబ్బందులు పెడు తోందని అన్నారు. మెదక్ అక్కన్న పేట రైల్వే లైన్ కోసం వందలాది లెటర్లు రాసి కొట్లాడి సాధించు కున్నామని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ రూపరేఖలే మారిపోయాయని చెప్పారు. గత ప్రభుత్వాలు మెదక్ ను నిర్లక్ష్యం చేశాయని, కానీ ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి చూసి ప్రజలు మూడోసారి కూడా టీఆర్ఎస్ కు కట్టబెడతారని కొత్త ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అక్కన్నపేట రైల్వే లైన్ ను మరింత పొడగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారుక్ హుస్సేన్, సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి, కలెక్టర్ హరీశ్ పాల్గొన్నారు.

## మంత్రి సబిత కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**మొదటిపేజీ తరువాయి..**

ఎక్కువ మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. జ్వరం, జలుబు, తలనొప్పి, విరేచనాలతో బాధపడుతున్నారు. తమకు కరోనా తరహా లక్షణాలు కనిపిస్తున్నాయని కొందరు విద్యార్థులు చెబుతుండడం ఆందోళన కల్గిస్తోంది. పలువురు విద్యార్థులకు కరోనా చికిత్స మందులు ఇస్తున్నట్లు సమాచారం. మరోవైపు తమను ఎవరూ పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ట్రిపుల్ ఐటీ ఆస్పత్రి సిబ్బంది అస్వస్థతకు గురైన విద్యార్థులకు నార్మల్ టా÷-లబెట్స్ ఇచ్చి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు క్లాసులు ప్రారంభంకావడంతో చాలామంది విద్యార్థులు క్లాసులకు హాజరయ్యారు. ఇ3, ఇ4 విద్యార్థులు సెలవుల అనంతరం క్యాంపస్ కు చేరుకుంటున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు మరోసారి చర్చించుకుని కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జ్ వీసీ వెంకటరమణ కలిశారు. యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. ట్రిపుల్ ఐటీలో అభివృద్ధి పనులు, క్యాంటిన్ నిర్వహణ, ఆహార నాణ్యత, బోధన, బోధనేతర అంశాలపై చర్చించారు. అలాగే ట్రిపుల్ ఐటీలో మౌలిక సదుపాలయ కల్పనకు, నాణ్యమైన విద్యా బోధనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని వీసీకి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. సమస్యలు పునరావృతం కాకుండా ప్రణాళికల రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. కమిటీల ఏర్పాటు వేగంగా పూర్తి చేస్తామన్నారు. విద్యార్థుల భవిష్యత్, వారి ప్రయోజనాలే తమకు ముఖ్యమని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. త్వరలోనే యూనివర్సిటీని సందర్శించి, క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని వీసీ వెంకటరమణకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఎంతో మంది అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. భారీ నష్టం వాటిల్లినా పట్టించుకోవడం లేదని చెప్పారు. సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారంటే..ప్రధాని, హోంమంత్రిని కలిసి పరిహారం కోరతారని ఆశించామన్నారు. కానీ రాజకీయ కార్యకలాపాలు, అప్పుల వేటలో ఉన్నారని మండిపడ్డారు. వీటి కోసం సీఎం కేసీఆర్ కాలం గడిపితే ప్రజలు హర్షించరని చెప్పారు. రాష్ట్రం అవస్థల్లో ఉంటే కెసిఆర్ రాజకీయ ప్రయోజనాల వేటలో ఉన్నారని మండిపడ్డారు. ఇకపోతే బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా..సీఎం కేసీఆర్‌కు కళాశాలను సందర్శించే తీరిక రెడ్డి అన్నారు. ఇంటర్ స్థాయిలో సాంకేతిక విద్యతో పాటు బలహీన, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్య అందించేందుకే ఈ కళాశాలను నెలకొల్పారని తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటీ 9000 మందికి రెసిడెన్షియల్ విద్య అందిస్తోందన్నారు. అలాంటి కాలేజీ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి చెందుతుందని.. మెరుగైన వసతుల కల్పన జరుగుతుందని ఆశించామన్నారు. వసతుల కల్పన కాదు కదా..కనీస సౌకర్యాలు లేవన్నారు. బాసర కాలేజీలో చదవుతున్న విద్యార్థులు సీఎం కేసీఆర్ మనవరాళ్లు, మనవళ్ల వంటి వారే అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెప్పారు.



లేకపోవడం విచారకరమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. బాసర ఐటీ విద్యార్థులు తమ కళాశాలను సందర్శించాలని సీఎం కేసీఆర్‌ను కోరినా.. పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులు, నిరుద్యోగు పోరాటంతోనే రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కు సీఎంగా గుర్తింపు దక్కిందంటే.. అది ఉద్యమనాయకుడిగా ఉన్న గుర్తింపుతోనే అని చెప్పారు. 9 ఏళ్ల బ్జడెట్‌లో బాసర ట్రిపుల్ ఐటీకి రూ.1,167 కోట్లు కేటాయిస్తే, అందులో ఖర్చు చేసింది కేవలం 294 కోట్లు మాత్రమే అని తెలిపారు. సాంకేతిక విద్యకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో బాసరలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేశారని ఎమ్మెల్సీ జీవన్ ఇప్పటికైనా సీఎం కేసీఆర్ భేషజాలకు పోకుండా..బాసర ట్రిపుల్ ఐటీలో సరైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాసిరకం భోజనం కల్పిస్తున్న కాంట్రాక్టర్‌ను తొలగించి మళ్లీ టెండర్ పిలవాలన్నారు. తరగతి గదుల్లో డెస్కులు, కళాశాలలో టాయిలెట్ల ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పించాలన్నారు. వైస్ ఛాన్సలర్?ను నియమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు బాసర ట్రిపుల్ ఐటీ సందర్శనకు వెళ్తే ప్రభుత్వానికి భయమెందుకు అని ప్రశ్నించారు. విపక్ష నేతలు సందర్శనకు వెళ్తే అరెస్ట్‌లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బిజెపి వైపు చూస్తున్న కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పలువురు తెరాస నాయకులు

**మొదటిపేజీ తరువాయి..**



దొరకకపోవడం తనను తీవ్రంగా బాదించినట్లు ఆయన చెపుతున్నాడు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలువులు సీయర్ కాంగ్రెస్, తెరాస నాయకలు బీజేపీలో చేరడాకి ఆ్ను ఏర్పాట్లు చేసుకొన్నట్లు తెలుస్తుంది. తెరాస లో గత పదేళ్ళ నుండి ఉన్నా తమకు ఎలాంటి గుర్తింపు లేదు, ఎమ్మెల్యే టిక్కెట్ కాదు కదా కనీసం అధినేత పాలకరింపఏ కారువైందు భావిస్తున్నవారంతా బీజేపీలో చేరడాకి ఉ ద్య్ కస్త లఉ తున్నట్లు తెలుస్తుంది.



కరీంనగరాకి చెందిన కాంగ్రెస్ లో ఎమ్మెల్సీగా గెలిచిన సంతోష్ కుమార్ పదవి ఉండగానే తెరాసలో చేరారు. ఆయన చేరిన నాటి నుండి నేటివరకు ఆయనకు పార్టీ కార్యక్రమాలలో కానీ, ప్రభుత్వ కార్యక్రమాలలో కానీ గార ఆరేదెళ్లలో ఎలాంటి ప్రాధాన్యత లేదు గత కొంతకాలంగా అసంతఅప్తితో ఉన్నారు. ఆయన కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం ఉన్నా, ఇంతకాలం మౌనంగా ఉన్న సంతోష్ కుమార్ ఇప్పుడు బీజేపీలో చేరడాకి, ఆ పార్టీ అధినాయకత్వంతో మంతనాలు జరిపినట్లు తెలుస్తుంది.

మరో కాంగ్రెస్ నాయకుడు కూడు సత్యనారాయణ కూడా బిజెపి లో చేరడాకి నిర్ణయించుకొన్నట్లు తెలుస్తుంది. వీరితోపాటు,పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కూడా కరీంనగర్, పెద్దపల్లి నియోజకవర్గాల నుండి బజపీలో చేరుతున్నట్లు తెలుస్తుంది.

**కోరుట్ల డాక్టర్ కూడా బిజేపి లోకి ....**

కోరుట్ల నియోజకవర్గం లో ఒక సీయర్ తెరాస నాయకుడు, ప్రముఖ డాక్టర్ కూడా గత కొంతకాలంగా అసంతఅప్తితో ఉన్నారు. గతంలో ఆయన తండ్రి కూడా స్థాక రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించారు. గత పదేళ్ళ నుండి ఆయన తెరసలో ప్రముఖ పాత్ర నిరవాయించిన, కొంత కాలంగా పార్టీ కార్యకరమలకు దూరంగానే ఉంటున్నారు. స్థాక ఎమ్మెల్యే సామాజిక వర్గాకి చెందిన ఈ డాక్టర్ రాజకీయంగా ఎంతో క్రియాశీలకంగా ఉండడమే కాకుండా, ఏంపి, ఎమ్మెల్యే ఎ్నకల్లో అన్నీ తానే అయి వ్యవహరించి, కోరుట్ల పట్టణంలో,మండలంలో పార్టీకి అధిక్యత సంపాదహించి పెట్టాడు. కానీ పార్టీలో ఈయనకు ఎలాంటి పదివి లేదు. అలాగే ఏదైనా ప్రభుత్వ నామినేటెడ్ పదవి వస్తుందు ఆశించినా, నిరాశే ఎదురైందు, చివరకు పార్టీ నాయకులు, ఇప్పటి ఎమ్మెల్యే కానీ, మాజీ ఏం పి కవిత కూడా ఈయన పట్ల ఆసక్తి చూపడం లేదు ఆయన తన స్నుహితుల వద్ద తన అసంతఅప్తి వెల్లడించినటు తెలుస్తుంది.

కోరుట్ల నియోజక వర్గంలో బిజెపికి బలమైన అభ్యర్థి లేకపోవడం, గత ఎ్నకల్లో పోటీ చేసిన డాక్టర్ వెంకట్ స్థాయి రాబోయే ఎ్నకల్లో సరిపోదనే భావనతో, బిజెపి కూడా కొత్త అభ్యర్థి కొరకు వెదుకుతుంది. తెలుగుదేశం నుండి తెరాసలో చేరి గేలిచిన కల్వకుంట్ల చణద్రశేఖర్ రావును ఎదుర్కొనడం ఇప్పుడున్న వారితో కాదనే, బిజేపి కొత్త అభ్యర్థికొరకు చూస్తుంది. అలాగే కాంగ్రెస్ నుండి కూడా వెలమ వర్గాకే చెందిన వ్యక్తి పోటీలో ఉ ఒడనున్న నేపథ్యంలో అదే వర్గాకి చెందిన వ్యక్తి అభ్యర్థిగా పెట్టాలనేది బిజేపి ఆలోచనగా కుపిస్తుంది. అందుకే కోరుట్ల లో ఈ డాక్టర్ కొరకు ప్రయత్నిస్తుందు , ఆయన కూడా అందుకలు అనుకూలంగా స్పందించినట్లు తెలుస్తుంది.



**జగిత్యాల నియోజకవర్గం నుండి మరో సీయర్ కు బిజేపి గాలం..**

జగిత్యాల నియోజకవర్గంలో గత రెండు ఎ్నకల్లో టిక్కట్టు ఆశించి, భంగపడ్డ సీయర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ ని కూడా బిజేపిలోకి తేవడాకి ప్రయత్నాలు ప్రారంభం అయినట్లు తెలుస్తుంది. ఎలాంగణ ఉద్యమకాలంలో పార్టీలో చేరి, కెసిఆర్ ఉప ఎ్నకల్లో కీలక పాత్ర పోషించిన ఈనాయకుకి జిల్లా అంతా పరిచయాలు ఉండడమే కాకుండా, మంచి వక్తగా, పుమంతుగా పేరుంది.

**వేములవాడలో తుల ఉమకు టిక్కట్టు ఎసరు ?**

కోరుట్ల, జగిత్యాల, వేములవాడ నియోజక వర్గాలలో మొదటి నుండి వెలమ సామాజిక వర్గాకి చెందిన వ్యక్తులకే తెరాస తిక్కట్లు కేటాయించింది. దీకి పోటీగా బిజేపి కూడా రాబోయే ఎ్నకల్లో అదే సామాజిక వర్గాకి చెందిన అభ్యర్థులనే నిలబెట్టాలు చూస్తుంది. వేములవాడ నుండి గత ఎ్నకల్లో పోటీచేసిన ప్రతాప రామకఅష్ణ, మాజీ కేంద్రమంత్రి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు శిష్యుడు. ఈ సారి ఆయనను కాదు తెరాస నుండి, ఈటల రాజేంద్ర తో పాటు బిజేపిలో చేరిన మాజీ జెడ్పీ చైర్పర్సన్ తుల ఉమకు ఇక్కడి నుండి టిక్కట్టు ఇస్తామనే బిజేపి నాయకత్వ హామీ ఇప్పుడు డోలాయమానంలో ఉంది.

వేములవాడ నుండి విద్యాసాగర్ రావు కుమారుడు వికాస్ రావు ను పోటీలో ఉంచాలు ఆయన కోరుకొంటున్నట్లు తెలుస్తుంది. యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలన్న బిజేపి ఆలోచనలకు అనుగుణంగా డాక్టర్ వఅత్తిలో ఉన్న వికాస్ ను రంగంలోకి దించాలనే ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. బీసీ వాదంతో తుల ఉమ గత ఎ్నకలకు ముందు నుండే వేములవాడ నియోజకవర్గంలో తన వర్గాన్ని ఏర్పరుచుకొంది. గత ఎ్నకల్లో తెరాస నుండి టిక్కట్టు ఆశించి భంగపడి, బిజేపిలో చేరి, అక్కడి ప్రజలతో నిత్యం అనుసందానం చేసుకొంటూ, ఖచ్చితంగా తనకే టిక్కట్టు వస్తుందనే ధీమాతో ఉన్నారు.

## ఉమామహేశ్వరి ఆత్మహత్య!

**మొదటిపేజీ తరువాయి..**

మానసిక ఒత్తిడికి లోనైనట్లు తెలిసింది. ఈ పరిణామాలే ఆత్మహత్యకు దారితీశాయని సమాచారం. జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసంలో ఉన్న బెడ్‌రూమ్‌లో ఉమా మహేశ్వరి ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆమె కూతురు దీక్షిత పోలీసులకు వెల్లడించింది.

ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు ఆమె గదిలోకి వెళ్లి తలుపులు వేసుకుందని, ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిందని తెలిపింది. దీంతో మధ్యాహ్నం రెండున్నర గంటలకు దీక్షిత పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్న పోలీసులు మూడు గంటలకు ఆమె గదిలోకి వెళ్లారు. అప్పుడు ఆమె ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారు. కాగా అనారోగ్య సమస్యలతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని దీక్షిత పేర్కొంది. ఆత్మహత్య చేసుకున్న సమయంలో ఇంట్లో నలుగురమే ఉన్నట్లు తెలిపింది. దీక్షిత ఫిర్యాదు మేరకు పోలీసులు సెక్షన్ 174 కింద అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నారు. కాగా సీనియర్ ఎన్టీఆర్ నాలుగో కూతురే ఉమా మహేశ్వరి. ఆమెకు ఇద్దరు కూతుళ్లు విశాల, దీక్షిత్. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కొన్ని నెలలుగా చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. ఆమె మృతికి కారణం ఆత్మహత్యగా తెలియడంతో జూబ్లీహిల్స్ పోలీసులు ఉమా మహేశ్వరి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఎన్టీఆర్ నలుగురు కుమార్తెల్లో ఉమా మహేశ్వరి అందరి కంటే చిన్నది. చెల్లి కావడంతో ఆమెపై తోడ బుట్టిన వాళ్లు ఎనలేని అభిమానం చూపేవారు.ఉమా మహేశ్వరి వయసు 52 సంవత్సరాలుగా తెలిసింది. ఆమె ఆత్మహత్య చేసుకుందని తెలిసి ఎన్టీఆర్ కుటుంబం దిగ్భా౦÷-రతికి లోనైంది. నందమూరి, నారా కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. బాలకృష్ణ, చంద్రబాబు, జూనియర్ ఎన్టీఆర్ ఉమా మహేశ్వరి నివాసానికి చేరుకున్నారు. ఇటీవలే ఉమామహేశ్వరి చిన్న కుమార్తె వివాహం జరిగింది. ఈ వివాహానికి నారా, నందమూరి కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. ఇంతలోనే ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## ముగిసిన శేషు కుమార్ మహా ప్రస్థానం

అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు చెందిన నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు అంత్యక్రియలకు తరలి వచ్చారు. కిక్కిరిసిన జన సందోహం నడుమ శేషు కుమార్ ఇంటి వద్ద నుండి వైకుంఠదామం వరకు వాహన శ్రేణిలో ప్రదర్శనగా వెళ్ళారు. హాజరైన ప్రతి ఒక్కరూ బాధాతప్త హఅదయంతో కళ్ళు చెమర్చారు. ప్రతి బడ్జెట్ పాఠశాల కోసం శేషు కుమార్ చేసిన సేవలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకున్నారు.

ఐవీ రమణారావు, నిస్సా జాతీయ నాయకులు పరంజ్యోతి, డాక్టర్ ప్రసాదరావు, రమణారెడ్డి, సంజీవరెడ్డి, కొమ్మినేని భూపాల్ రావు, రమేష్ రావు తదితర ట్రస్మా రాష్ట్ర నాయకులు తరలివచ్చి శేషు కుమార్ పార్థివ దేహాన్ని కడసారి చూసి కన్నీటి నివాళులు అర్పించారు. ఖమ్మం లోని విద్యా సంస్థల ప్రముఖులు కేసా వీరన్న, మువ్వా శ్రీనివాసరావు, వీరారెడ్డి, సాంబశివరెడ్డి, ఆర్ ఆర్ ప్రసాద్, న్యూ విజన్ ప్రసాద్, హార్వెస్ట్ రవిమారుత్, లక్కినేని ప్రసాద్, ఆర్జేసీ కఅష్ణ, కాటేపల్లి నవీన్, పారుపల్లి ఉషాకిరణ్, గుర్రం కాంతారావు, బగ్గారపు కాంతారావు, పోట్రు నాగేశ్వరరావు, కొత్తగూడెం కఅష్ణవేణి మాచవరపు కోటేశ్వరరావు, హైదరాబాద్ త్రివేణి వీరేందర్ చౌదరి, శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కె ఎస్ వి సుధాకర్ తదితరులు శేషు కుమార్ పార్థివ దేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఇలా శేషు కుమార్ అంత్యక్రియలకు హాజరైన వారి విఐపిల పేర్లు చాలానే ఉన్నాయి.



## కేఆర్ఎంబీ పరిశీలనలో కృష్ణా మిగులు జలాల పంపిణీ

**రాజ్యసభలో వెల్లడించిన జలశక్తి మంత్రి బిశ్వేశ్వర్ తుడు**

న్యూఢిల్లీ,అగస్టు1: కృష్ణానది మిగులు జలాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య వాటాలను నిర్ధారించే అంశం కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు కేఆర్ఎంబీ పరిశీలనలో ఉందని జలశక్తి మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులలో 75 శాతం నికర జలాలకు మించి ప్రవహించే మిగులు జలాలను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేందుకు నిర్దుష్టమైన విధానం రూపకల్పన చేసే బాధ్యతను కేఆర్ఎంబీ రివర్ మేనేజ్‌మెంట్ కమిటీ కి అప్పగించినట్లు తెలిపారు.

వర్షా కాలంలో కృష్ణా నదిపై ఉన్న ప్రధాన ప్రాజెక్టుల నుంచి విడుదలయ్యే మిగులు జలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు నియంత్రిత పద్ధతిలో పంపిణీ చేసేందుకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)కు చెందిన సాంకేతిక సంఘాన్ని తమ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిందని మంత్రి చెప్పారు. అయితే ఉభయ రాష్ట్రాలు దీనికి సంబంధించిన అవసరమైన సమాచారం సమర్పించకపోవడంతో సాంకేతిక సంఘం తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి చేయలేకపోయిందని ఆయన పేర్కొన్నారు. ఒక నీటి సంవత్సరంలో కృష్ణా నదిలో లభించే మిగులు జలాలను వినియోగించుకునే స్వేచ్ఛను బచావత్ ట్రైబ్యునల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కల్పించింది. మిగులు జలాల వినియోగం తప్ప వాటిపై ఆంధ్రప్రదేశ్‌కు హక్కు ఉండబోదని ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. ఆంధప్రదేశ్ పునర్విభజన చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా ఏర్పడిన నేపథ్యంలో కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు చేసేందుకు కృష్ణా జలాల వివాద పరిష్కార ట్రైబ్యునల్ కాలపరిమితిని పొడిగించడం జరిగిందని మంత్రి వివరించారు.

## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం

హైదరాబాద్,అగస్టు1: హైదరాబాద్‌లో సోమవారం ఉదయం మరోమారు భారీ వర్షం ముంచెత్తింది. ఉదయం ఎండకొట్టినప్పటికీ.. క్రమంగా మబ్బులు కమ్ముకోవడంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, కూకట్‌పల్లి, ఎర్రమంజిల్, ఖైరతాబాద్, బషీర్‌బాగ్, అమీర్‌పేట, తర్నాక, చింతల్‌బస్తి, సోమాజిగూడ, నాంపల్లి, లక్డీకపూల్, కోఠిలో కుండపోతగా వర్షం కురిసింది. నారాయణగూడ, హిమాయత్‌నగర్, మాదాపూర్, లింగంపల్లి, ఉప్పల్, ఓయూ క్యాంపస్, నాచారం, మల్లాపూర్, కాప్రా, ఈసీఐఎల్, సికింద్రాబాద్, బేగంపేట, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భారీ వర్షం పడింది. చాదర్‌ఘాట్, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌లో వర్షం కురుస్తున్నది. అయితే ఒక్కసారిగా వరణుడు విరుచుకుపడటంతో రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పంజాగుట్ట శ్మశానవాటిక వద్ద భారీగా వాన నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఈ నెల 3,4 తేదీల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమ, మంగళవారాల్లో కొన్నిప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడుతాయని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈ నెల 5వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మంగళవారం పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని చెప్పింది. ఈ నెల 3న ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని, పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 4న కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. 5న రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది.

## చీకోటి వ్యాపారంపై ఎందుకు స్పందించరు

### మెదక్ డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్‌కు సైతం సంబంధాలు

### సిఎం కేసీఆర్ తీరుపై మండిపడ్డ దాసోజు శ్రవణ్

హైదరాబాద్,అగస్టు1: క్యాసినో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న చికోటి ప్రవీణ్‌తో టీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కయ్యారని ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ఆరోపించారు. దీనికి సంబంధించి ఆధారాలను బయటపెడతామని అన్నారు. చీకోటి వ్యవహారంలో టీఆర్ఎస్ పెద్దల పాత్ర ఉన్నా కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తలసాని, ఎర్రబెల్లి, మల్లారెడ్డితో పాటు ఇతర టీఆఎస్ ఎమ్మెల్యేల సంబంధాలపై కేసీఆర్ ప్రభుత్వం సీబీఐ విచారణ జరిపించి నిజాయితీ నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. చేయని తప్పుకు సోనియాను విచారిస్తున్న ఈడీ.. ఇంత పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ జరగుతున్నా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులను ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ప్రవీణ్‌తో మెదక్ డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్ కు సైతం సంబంధాలు న్నాయని శ్రవణ్ ఆరోపించారు. కొండపాక గ్రామంలోని బ్యాంక్ లాకర్ తో పాటు ఓ టీఆర్ఎస్ నాయకుని ఇంట్లో చీకోటికి సంబంధించిన మనీ ల్యాండరింగ్ పత్రాల సూట్ కేసులు ఉ న్నాయని అన్నారు. ఆ డాక్యుమెంట్లను బయటకు తెప్పించి పక్షపాతం లేకుండా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈడీ అధికారులు బ్యాంక్ లాకర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు సమగ్ర విచారణ జరపాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలు కష్టాలు పడుతుంటే చీకోటి మాత్రం జనం సొమ్ముతో క్యాసినో ఆడుతున్నారని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. చిట్టి దేవందర్ రెడ్డిపై కూడా వెంటనే చర్యలు తీసుకోవాలని దాసోజు డిమాండ్ చేశారు.

## నిరుపేదకు ఇంటి స్థలం కొనుగోలుకై రూ. 5 వేలు సహాయం చేసిన గుగిల్ల నర్సయ్య

**లింగాలఘనపురం ఆగస్టు 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన విశ్వ బ్రాహ్మణ నిరుపేద కుటుంబం మందుగుల సత్యనారాయణ ఇంటి స్థలం కొనుగోలు కోసం 5 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగిల్ల



నర్సయ్య ఆర్థిక సహాయం చేశారు. మందుల సత్యనారాయణ కుటుంబానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగ్గిల కొమరయ్య, ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, మైల్ల సాయిలు, గైని బిక్షగౌడ్, భీమగోని మల్లయ్య పాల్గొన్నారు.

## 7వ వార్డ్ ను సందర్శించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్

**జగిత్యాల ఆగష్టు 01 (ప్రజామంటలు):** 7వ వార్డ్ ను సందర్శించి, అక్కడ ఉన్న సమస్యలని వెంటనే పరిష్కరించాలని అధికారులని అదేశించిన మున్సిపల్ చైర్పర్సన్



డా. భోగ శ్రావణి ప్రవీణ్. అలాగే మిషిన్ భగీరథ సమస్య ఎక్కడ ఉన్నదో వాటిని వెంటనే పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ కి తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొన్ని చోట్ల రోడ్లు గుంతలు ఏర్పడటంతో వాటిని మొరం పోయించి బ్లేడ్ బండి ద్వారా పూడ్చడం జరిగినది. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట అయిల్ బాల్స్ వేసిన చైర్పర్సన్. కాళీస్థలం యజమానులు మీ యొక్క కాళీ ప్లాట్స్ ని క్లియర్ గా ఉంచుకోవాలి. లేనియెడల రెవెన్యూ పరంగా చర్యలు తీసుకుంటాం. వీరి వెంట కౌన్సిలర్ వొల్లెపు రేణుక, బాలే ఎల్లం, అశోక్, వార్డ్ ఆపిసర్, వర్క్ ఇన్స్పెక్టర్, నాయకులు వొల్లెపు మొగిలి, కార్యాలయ సిబ్బంది, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల వంటావార్పులో.... జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ చైర్మన్ శోభారాణి

**జగిత్యాల ఆగష్టు 01 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ వ్యవస్థ ఒక కన్నులాంటిదని, రెవెన్యూ వ్యవస్థలో కీలకమైన వీఆర్ఏలు సమస్యల సాధనకోసం



సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని జగిత్యాల జిల్లా పంచాయితీ రాజ్ ఛాంబర్ చైర్మన్, బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల పే స్కేల్ జీవో వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలనీ, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల స్థానంలో వారసులకు వీఆర్ఏ ఉద్యోగం ఇవ్వాలనే మూడు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని శోభారాణి డిమాండ్ చేశారు. మహిళా వీఆర్ఏ లు పెద్ద సంఖ్యలో పాల్గొని వంటవార్పు చేసి అక్కడే భోజనాలు చేశారు. నిరసన కార్యక్రమంలో విఆర్ఏ జేఏసీ జగిత్యాల జిల్లా కన్వీనర్ ధ్యాగల గంగారాం, కో - కన్వీనర్ సుంకం తిరుపతి, నాగరాజు, వీరయ్య, గంగారెడ్డి, శంకర్, నాగరాజు, సల్మాన్, లక్ష్మణ్, తిరుపతి, నారాయణ, వెంకట్, అజయ్, దీప, లక్ష్మీ, దీపిక, మానస, సతీష్, సుధాకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా) ప్రథమ జిల్లా మహాసభలు

**లింగాలఘనపురం ఆగస్టు 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి




మండలం నిడిగొండ సమీపంలోని జనగామ టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా) సంఘం ( టిఆర్ఎస్ కెవి అనుబంధం) ప్రథమ జిల్లా మహాసభలు-2022 నిర్వహించారు. ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలను (ఆశయాలను) ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. వైద్యో నారాయణో హరి అంటే వైద్యులు దేవునితో సమానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కె.వి. రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'దాగి ఉన్న నిజం' కవిని సన్మానించిన మేరు సంఘం

**కొడిమ్యాల ఆగస్టు 01 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణానికి చెందిన కవి వోదెల గంగాధర్ మేరు దాగి ఉన్న నిజం కవిత్వం రాసిన కవి ఆదివారం కొడిమ్యాల మేరు



సంఘ సభ్యులను కలవడానికి రావడం జరిగింది. కొడిమ్యాల మేరు సంఘం వారు అతనిని శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు దీకొండ పెద్ద గంగాధర్, అధ్యక్షులు దీకొండ గంగాధర్, ఉపాధ్యక్షులు సోమ నరసయ్య, కార్యదర్శి రాపర్తి సత్యం, కోశాధికారి రామగిరి లక్ష్మణ్, సంఘ సభ్యులు రాపర్తి నరసింగరావు, దీకొండ చంద్రశేఖర్, రాపర్తి మీనయ్య, దీకొండ రాజేందర్, రాపర్తి అశోక్, రాపర్తి జనార్ధన్, రాపర్తి లక్ష్మణ్, సోమ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# మీ-సేవ సెంటర్ పై చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్ కు బాధిత రైతు పిర్యాదు
- ఎలాంటి ఆధారాలు లేకుండానే 31 గుంటలు భూమి మార్పిడి
- తల్లి పేరున భూమి మార్చుకున్న 'మీ సేవ' నిర్వాహకుడు
- రెవెన్యూ అధికారులనూ తప్పు ద్రోవ పట్టించిన మీ సేవ"కుడు"

**బుగ్గారం/జగిత్యాల ఆగస్ట్ 01 (ప్రజామంటలు):** నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఆధారాలు లేకుండా మీసేవ సెంటర్ యొక్క సేవలను దుర్వినియోగం చేసి భూమి మార్పిడి చేసుకున్న జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని మీ సేవ సెంటర్ పై, నిర్వహకునిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతు కళ్లెం చిన్నన్న సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.... బుగ్గారం మండలం సిరివంచకోట శివారులోని సర్వే నంబర్ 330 లో గల తన పట్టాభూమి 31గుంటలను బుగ్గారం మీ-సేవ సెంటర్ నిర్వాహకుడు మొగిలి సుధన్ ఎలాంటి ఆధారాలు లేకుండానే ఆయన తల్లి పేరున మార్పిడి చేసుకున్నాడని ఆరోపించారు. మీసేవ తన చేతిలో ఉందని భ్రమిసి రెవెన్యూ అధికారులనూ కూడా "మీ-సేవ నిర్వహకుడు" తప్పుద్రోవ పట్టించాడని అన్నారు. గతం లోనే స్థానిక మండల తహసీల్దార్ తో పాటు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగా తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తానని రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వకంగా వాంగ్మూలం ఇచ్చాడని కళ్లెం చిన్నన్న సూచించారు. 31 గుంటల భూమికి కేవలం 15 గుంటలు మాత్రమే తిరిగి రిజిస్ట్రేషన్ చేశాడని, భూమి సర్వే చేయించి మిగతాది చేస్తానని చెప్పి మరోసారి మోసం చేశాడని అన్నారు. సర్వేయర్ ద్వారా సర్వే చేయించి నెలలు గడిచినా మిగతా 16 గుంటలు రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు రావాల్సిన రైతుబంధును కూడా అక్రమ భూ మార్పిడి తో మీసేవ నిర్వాహకుడు స్వాహా...చేసి తన తల్లిపేరున పొందుతున్నారని పేర్కొన్నారు. అక్రమంగా భూ మార్పిడి చేసుకొని దౌర్జన్యంగా భూ-కబ్జా.. చేస్తున్నారని ఆరోపించారు. బాధిత రైతు కళ్లెం చిన్నన్న పోలీసులకూ కూడా పిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థానిక మండల రెవెన్యూ అధికారులు అయితే ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని, మీ-సేవ నిర్వాహకులను కాపాడే ప్రయత్నంలో అధికారులు ఉన్నారని ఆరోపించారు. స్వయంగా తానే ఆన్ లైన్ లో ఫీజు చెల్లించి మండల సర్వేయర్ ద్వారా భూమి సర్వే చేయించినా అధికారులు హద్దులు పాతలేదని అన్నారు. నా పట్టా భూమిని మీసేవ నిర్వాహకుడు మొగిలి సుధన్ తల్లి అయిన మొగిలి రాజవ్వ పేరున ఎలా మార్పిడి జరిగిందో తెలపాలని స.హ. చట్టం ద్వారా రెవెన్యూశాఖ అధికారులను కోరితే దాన్ని కూడా తుంగలో త్రొక్కి సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించారని, ఏండ్లు గడిచినా తనకు సమాచారం ఇవ్వడం లేదని బాధిత రైతు కళ్లెం చిన్నన్న




ఆవేదన వ్యక్తపరిచారు. మీ సేవ యొక్క సేవలను తన స్వార్థం కోసం దుర్వినియోగం చేసి నాభూమి రికార్డుల్లో గల్లంతు చేశారని మీసేవ సెంటర్ పై లిఖితపూర్వకంగా పిర్యాదు చేసినా రెవెన్యూశాఖ నుండి చర్యలు శూన్యం అయ్యాయని బాధిత రైతు కంటతడి పెట్టారు. మొగిలి సూధన్ చేతిలో ఉన్న మీ సేవ యొక్క సేవల ద్వారా రెవెన్యూశాఖ రికార్డులలో అన్యాయంగా, అక్రమంగా, దర్జాగా భూమిని మార్చుకోవడమే కాకుండా మొఖాపై ఉన్న తన భూమిని కూడా దౌర్జన్యంగా కబ్జా చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన భూమి తనకు 31 గుంటలు రెవెన్యూశాఖ రికార్డుల్లో మార్చాలని, నా భూమి నాకు దక్కే విధంగా చూడాలని, నాకు చెందాల్సిన రైతుబంధు డబ్బులు రూ. 34,875-00 మొగిలి రాజవ్వ నుండి నాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ను బాధిత రైతు కళ్లెం చిన్నన్న కోరారు. తన, తన కుటుంబ స్వార్థం కోసం మీసేవ యొక్క సేవలను దుర్వినియోగం చేసినందుకు గాను మీసేవ నిర్వహకునిపై, సెంటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని మీసేవను సీజ్ చేయాలని కళ్లెం చిన్నన్న జిల్లా కలెక్టర్ గుగులోతు రవికి విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలమార్చుకోవాలి

**శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక**

**జగిత్యాల ఆగస్టు 01 (ప్రజామంటలు):** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక చార్య అన్నారు. సోమవారం శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో సత్సాంగ్ 15 వార్షికోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, శ్రీమద్భాగవతం మహా పురాణము పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఉరుకుల, పరుగుల జీవన విధానంలో ఒత్తిడికి గురవుతున్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక అన్నారు. శ్రావణ మాసంలో ప్రతి ఇల్లు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఇంట్లో పిల్లలకు మన సంస్కృతీ సంప్రదాయాలను భావి తరాలకు అందించే బాధ్యత తల్లిదండ్రులపై మనందరిపై ఉందని, ఏకాగ్రత ద్వారా జీవిత ప్రశాంతత లభిస్తుందన్నారు. ఏకాగ్రత ఉండడానికి చెడును వీడనాడి మంచి మార్గంలో నడవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా నడవడం ద్వారా ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా జీవనం గడిపే అవకాశం ఉందన్నారు. తప్పును సరిదిద్దుకోవడానికి ధ్యానం చేయాలన్నారు. తన ఆత్మను వశపర్చుకోవడం ధ్యానం మార్గంను అనుసరించాల్సిన మార్గం ఎంతైనా ఉందన్నారు. అందరికి యోగం అబ్బేది ధ్యానం ద్వారానే తోడ్పడుతుందన్నారు. విశ్వకర్మయోగం ద్వారా ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు భక్తిమార్గంలో నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సబాపతి తిగ్గుళ్ల విష్ణు శర్మ మాట్లాడుతూ.. ఉరుకుల, పరుగుల జీవన విధానంలో ఒత్తిడికి గురవుతున్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ భక్త మార్కండేయ ఆలయం విశిష్టత గురించి, శ్రీమద్భాగవతం మహా పురాణము చేసే విధానంపై భక్తులకు తెలిపారు. అనంతరం శ్రీమద్భాగవతం మహా పురాణము ప్రతి ఒక్కరూ చదవాలని సూచించారు. అనంతరం సత్సాంగ్ సభ్యులకు శ్రీమద్భాగవతం మహా పురాణము అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక, సబాపతి తిగ్గుళ్ల విష్ణు శర్మ, మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, శ్రీ భక్త మార్కండేయ



దేవాలయం సత్సాంగ్ నిర్వాహకులు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్, గీతా సత్సంగ్ ట్రస్ట్ కార్యదర్శి పాంపట్టి రవిందర్, శ్రీ లక్ష్మీ గణేష్ మందిర కన్వీనర్ కోటగిరి శ్రావణ్, నవదుర్గ సేవా సమితి నిర్వాహకులు కస్తూరి శ్రీనివాస్, పద్మశాలి సేవా సంఘం ఉపాధ్యక్షుడు చింత కింది రవి చందు, మానపురి శ్రీనివాస్, భోగ రాజు, డైరెక్టర్లు బొద్దున రాజేష్, చెట్ పల్లి గణేష్, గుండేటి స్వరాజ్య లక్ష్మీ, ధ్యావన పెల్లి రాజేందర్, వనమాల సహదేవ్ భాగ్య లక్ష్మీ, సంగీత శ్రీనివాస్, చిలుక రాజన్న, చిలుక శ్రీనివాస్, కోర్టు శ్రీను, బుస గంగారాం, సిరిపురం జితేందర్, గుడికందుల వెంకన్న, అనుమల్ల వెంకటేష్, ఆసం ఆంజనేయులు, జోగ మల్లేశం, ఏ.ఎస్. వాసు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జలాలతో ఆలయాల్లో అభిషేకాలు

**చిగురుమామిడి ఆగస్టు 01 (ప్రజామంటలు):** గౌరవెల్లి రిజర్వాయర్ ట్రయల్ రన్ ను ఆదివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను, సోమవారం మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సుందరగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవెల్లి రిజర్వాయర్ వద్ద నుండి తీసుకువచ్చిన కాళేశ్వరం పవిత్ర జలాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిగురుమామిడి మండల కేంద్రంలోని చంద్రశేఖర ఆలయంలో శివాలయంలో అభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... గౌరవెల్లి ప్రాజెక్టు ఏర్పాటుకై హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ అకుంటిత దీక్షతో పోరాడి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయడంలో అహోరాత్రులు శ్రమించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినప్పటికీ వెనుకడుగు వేయకుండా ప్రాజెక్టు ట్రయల్ రన్ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుతో భవిష్యత్తులో మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతం కోనసీమ లాగా మారి కలకలలాడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, పాక్స్ చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, ఆలయ చైర్మన్ తాళ్లపెల్లి సంపత్, మండల మహిళా సమితి అధ్యక్షురాలు అందె సుజాత, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రామోజు కృష్ణమా చారి, రైతు



సమన్వయ సమితి సభ్యులు పన్యాల భూపతి రెడ్డి, సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, సుద్దాల ప్రవీణ్, సన్నీల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, ఎంపీటీసీ మేడబోయిన తిరుపతి, నాయకులు పెసరి రాజేశం, కిష్టారెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్ రెడ్డి, కాల్వల రాజిరెడ్డి, పెనుకుల తిరుపతి, బోయిని మనోజ్, అందె పోచయ్య, వంతడుపుల దిలీప్, నాగెల్లి రాజిరెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, ఎస్కె సిరాజ్, పిల్లి వేణు, సిద్దెంకి రాజమల్లు, గీట్ల తిరుపతి రెడ్డి, కల్వల సంపత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాశబోయిన నరసయ్య, దొబ్బల బాబు, సర్వర్ పాషా, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామకు చేరుకున్న పద్మశాలి జైత్రయాత్ర

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** పద్మశాలి ఐక్యత చాటడానికిక తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పద్మశాలి జైత్రయాత్ర సోమవారం జనగామకు చేరుకుంది. ఈ సందర్భంగా కెమిస్ట్రీ భవన్లో ఏర్పాటు చేసిన సభకు జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కన్వీనర్ మచ్చ ప్రభాకర్ మాట్లాడుతూ.... పద్మశాలీలు హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. రాబోయే రోజుల్లో పద్మశాలి ముందుకెళ్లి రాజకీయ శక్తిగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల అధ్యక్షులు, జనగామ జిల్లా



ప్రధాన కార్యదర్శి దోర్నాల వెంకటేశ్వర్లు, చింతకింది కృష్ణమూర్తి, బోగరాము దయాకర్, మచ్చ బాలనర్సయ్య, గుర్రం నాగరాజు, జనార్దన్, చింతకింది మల్లేష్. వెంకటేశ్వర్లు, గజ్జల దామోదర్ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో హెూం గార్డు మృతి

**మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

**హుజురాబాద్ ఆగస్టు 01 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బోడ శంకర్ వయస్సు 55 సంవత్సరాలు ద్విచక్ర వాహనం పై హుజురాబాద్ వైపు వెళుతుండగా కరీంనగర్ రోడ్డుపై కారు అతివేగంగా వెళు తూ ద్విచక్ర వాహనానికి ఎదురుగా వచ్చి ఢీ కొనడంతో పాటుగా మరో వాహనాన్ని సైతం ఢీకొనడంతో వారు తీవ్ర గాయాల పాలయ్యారు. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బోడ శంకర్ వృత్తి హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో హెూమ్ గార్డ్ గా గత 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు. అతనికి ఇద్దరు బిడ్డలు ఒక కొడుకు వున్నారు. తన భార్య ఐదు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందినది.



కాగా సోమ వారం శంకర్ హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఉదయం విధులకు హాజరు కావడానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనంలో మొదట హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఆనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యులు వరంగల్ ఎంజిఎం కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినాడు. కాగా రోడ్డు ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదంలో మరో ద్విచక్ర వాహనానికి కారు ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులకు గాయాలు కావడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## యువకుని తలకు తీవ్ర గాయాలు, ఆపరేషన్ కు రూ.5 లక్షల వరకు ఖర్చు

**సాయం చేసే దాతలకై ఎదురుచూపు.....**

**రాయికల్ ఆగస్టు 01 (ప్రజామంటలు):** మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య భాగ్య కుమారుడు రోహిత్ అనే యువకుడు తన కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలకడానికి కారులో హైదరాబాద్ ఏయిర్ పోర్ట్ కి



వెళ్లి తిరిగి వస్తుండగా వేములవాడ సిరిసిల్ల మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రోహిత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఆపరేషన్ కి సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో ఆ నిరుపేద తల్లిదండ్రులు కొడుకును బతికించుకోవడం కోసం కన్నీరుమున్నీరు అవుతున్నారు. విషయం తెలిసిన రోహిత్ స్నేహితులు హెల్ప్ ఫర్ రోహిత్ అనే టాగ్ లైన్ తో సహాయం చేయాలనీ సోషల్ మీడియా వేదిక ద్వారా కోరారు. రోహిత్ స్నేహితులు మాట్లాడుతూ.... పార్థించే చేతుల కన్నా తోచిన సహాయం చేసే చేతుల గొప్పవి అన్న మాట నిజమని నిరూపించిన భూపతిపూర్ ప్రజలు, మరియు ఒక్కొక్కరుగా హెల్ప్ ఫర్ రోహిత్ టాగ్ లైన్ కి వివిధ గ్రామాలనుండి కూడా సహాయం చేస్తున్నారని తెలిపారు. కొడుకు కి వైద్యం చేయించే స్తోమత తమ దగ్గర లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆపరేషన్ కు లక్షల్లో డబ్బులు అవుతాయని ప్రభుత్వం పరంగా మరియు దాతలని వేడుకుంటున్నారు. సాయం చేసే దాతలు 8179860511, 9014707814 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

## తపాలశాఖ పథకాలను వినియోగించుకోవాలని గడప గడపకు ప్రచారం

**మల్లాపూర్ ఆగస్టు 01 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల చిట్టాపూర్ గ్రామంలో తపాల శాఖ సిబ్బందితో కడకుంట్ల సాయికుమార్ సమావేశం అయ్యారు. తపాల శాఖ నిర్వహిస్తున్న పథకాల గురించి సుకన్య సమృద్ధి ఖాతా, ప్రధానమంత్రి జీవనజ్యోతి, అటల్ పెన్షన్, రికరింగ్



డిపాజిట్లు, సేవింగ్ ఖాతాలు గ్రామీణ తపాలా జీవిత భీమా, ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకుల గురించి వివరించడం జరిగింది. సర్పంచ్ గడప గడపకు తిరిగి ఖాతాలు చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిపియం రాజేశం, ఉమేష్, స్వాతి, ఏబిపి యం. రమణ రవితేజ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ కు దరఖాస్తుల ఆహ్వానం

**హుజూరాబాద్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలిగి తీయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒలంపియాడ్ నిర్వహణ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1. శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్

SRF 1729 SRINIVASA RAMANUJAN FOUNDATION

ఒలంపియాడ్, 2. సివి రామన్ సైన్స్ ఒలంపియాడ్, 3. అబ్దుల్ కలాం ఒలంపియాడ్, 4. స్టేట్ ఇంగ్లీషు ఒలంపియాడ్, .5 నేషనల్ శ్రీనివాస రామానుజన్ మాథ్స్ ఒలంపియాడులకు నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి గలవారు ఈనెల 30 లోపు WWW.SRMOE.COM దరఖాస్తు చేసుకోవచ్చని ఈ ఒలంపియాడ్ లకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతి స్కూలు నుండి 20 మంది విద్యార్థులకు ఉచితంగా ప్రవేశం ఉంటుంది. పరీక్ష వారి వారి తరగతుల స్థాయికి ఆధారంగా వేరువేరుగా పేపర్ ఉంటుందని, ప్రభుత్వ పోటీ పరీక్షల మాదిరిగా ఓఎంఆర్ పద్ధతిలో ఈ పరీక్ష నిర్వహించి అనంతరం డూప్లికేట్ ఓఎంఆర్ షీట్ అందిస్తామన్నారు. అంతేకాకుండా లెవెల్ వన్ ఎగ్జామ్ తను చదువుతున్న పాఠశాలలోనే అక్టోబర్ 21న నిర్వహించి అందులో ప్రతిభ గల వారిని లెవల్ టుకు ఎంపిక చేసి డిసెంబర్ 4న జిల్లా హెడ్ కోటర్స్ లో ఎంపిక చేయబడిన సెంటర్లో లెవల్ టు ఎగ్జామ్స్ నిర్వహించి ప్రతిభావంతులకు డిసెంబర్ 21న హైదరాబాద్ రవీంద్ర భారతి లో అవార్డ్స్ కార్యక్రమము కేంద్ర రాష్ట్ర స్థాయి ప్రముఖుల చేతుల మీదుగా ఉంటుందని పూర్తి వివరాలకు 9704766583 నెంబర్లో సంప్రదించవలసిందిగా కోరారు.

ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ బస్ స్టాండ్ ఎదురుగా



ఉన్నఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు అనిల్ గౌడ్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మరియూ ట్రాఫిక్ సీఐ తిరుమల్ పాల్గొని కార్మిక జెండా ఎగురవేసి, కేక్ కాట్ ఆటో డ్రైవర్ల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



రఘునాథపల్లి శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో శ్రావణ మాస మొదటి సోమవారం మహా శివుడికి అభిషేకాలు, ఆలయ అర్చకులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ ప్రత్యేకంగా పూజలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు. ఆలయాల్లో సందడి. పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు, వినయ్ కుమార్. లగిశెట్టి లింగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, పేర్ని ఉషా రవి, సీనియర్ జర్నలిస్టు చింత కింది కృష్ణమూర్తి, ఆకుల జ్యోతి.

## హరిహర ఆలయములో శ్రావణ మాస సందడి

**జగిత్యాల ఆగస్టు 01 (ప్రజామంటలు ):** జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధి




హరిహరాలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా భక్తులు ఆలయానికి విశేషంగా హాజరై స్వహస్తాలతో పరమశివుని అభిషేకించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ ఆశీర్వచనం చేశారు. వైదిక క్రతువులు సిరిసిల్ల కపిల్ శర్మ, వినయ్ శర్మ, నిర్వహించగా కార్యక్రమంలో మోతె రాజగోపాల్ రావు, రఘుపతి శర్మ, శ్రీధర గణపతి శర్మ, సత్యనారాయణ రెడ్డి, కళ్యాణ్, సంతోష్ భార్గవ్, శ్రీనివాస్ చారి, సిరిసిల్ల రాజేంద్ర శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి రెడ్డి సంఘం అధ్యక్షునిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గాదె రఘునాథరెడ్డి

**చిగురుమామిడి ఆగస్టు 01 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం



ఇందుర్తి రెడ్డి సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. అనంతరం అధ్యక్షునిగా గాదె రఘునాథ్ రెడ్డి, కార్యదర్శి గునకుల రాజిరెడ్డి, ఉపాధ్యక్షునిగా కాంతల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లుగా గునుకుల గణపతి రెడ్డి, కంది రాజ శేఖర్ రెడ్డి, గాదె రఘునాథ్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, బజార్ శ్రీనివాస్ రెడ్డి, దురుగుంటి జనార్దన్ రెడ్డి, గుణుకుల రవీందర్ రెడ్డి, గునుకుల కమలాకర్ రెడ్డి, కరివేద మహేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎలక్షన్ అధికారి గునకుల మధుసూదన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కొమెర మహేందర్ రెడ్డి, లు తెలిపారు. రఘునాథ్ రెడ్డి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా మరొకసారి ఎన్నిక పట్ల గ్రామ సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మెర మంజుల మహేందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వర్షకొండ హైస్కూల్ లో నోట్ బుక్స్ పంపిణీ

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 01 (ప్రజామంటలు):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



వర్షకొండలో 9,10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్, ఇబ్రహీంపట్నం మండలం వారి ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్ లు 55 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏలేటి చిన్నా రెడ్డి, డైరెక్టర్ పొనకంటి వెంకట్ చేతుల మీదుగా పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న రెడ్డి మాట్లాడుతూ%ూ%. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి మీ గ్రామానికి, మీ తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు పేరు తేవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ.... మా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ లు అందించి నందుకు లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు శాంత భూషణ్, కార్యవర్గ సభ్యులు గణేష్, హరిప్రసాద్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, నాయకులు దొంతుల తుక్కారం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల నిరవధిక సమ్మె

### సంఘీభావం తెలిపిన రెవెన్యూ అధికారులు


**భీమదేవరపల్లి ఆగస్టు 01 (ప్రజామంటలు):** గత వారం రోజులుగా తమ



న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సేవకులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మండల రెవెన్యూ అధికారులు సంఘీభావం ప్రకటించారు. సీఎం అసెంబ్లీలో ప్రకటించిన పే స్కేల్ జీవో వెంటనే విడుదల చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు, 55 సం.లు పైబడిన వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలనే డిమాండ్స్ తో సమ్మె కొనసాగిస్తున్నారు. సోమవారం మండల తహశీల్దార్ పోలం ఉమారాణి, నాయబ్ తహశీల్దార్ శివకుమార్, సీనియర్ సహాయకులు చిమాన్ నాయక్, జూనియర్ సహాయకులు యాదగిరి, గిర్దావర్ నర్సింహా నాయక్ లు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు సంఘీభావం ప్రకటించారు.

## పెంబర్తి కంబాల కుంటను పరిశీలించిన బిజెపి బృందం

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెంబర్తి కంబాల కుంటను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ.... ఎఫ్.టి.ఎల్. పరిధిలో ఉన్నప్పటికీ భూధాంధ పేరుతో కుంటను అమ్ముకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అనేక సంవత్సరాలుగా పెంబర్తి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడానికి ఈ కుంట ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గొర్ల కాపరులకు మత్స్యకారులకు కుంట ఉపయోగపడుతుందని, భూధాంధాల పేరుతో ఇక్కడ ఆర్టిఏ ఆఫీస్ నెలకొల్పి భూ విక్రయాలు జరిగాయని, వెంటనే ఆర్టిఏ ఆఫీసు ను తరలించి కుంటను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె వి ఎల్ ఎల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, దేవర ఎల్లయ్య, శివరాజ్ యాదవ్, బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, పవన్ శర్మ, కేశపురం రవి , శానబోయిన మైపాల్, కోట వినోద్, తిరుపతి, మధు, ఫుల్ టైమర్ నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.



# వర్గీకరణ చేయకపోతే బీజేపీపై యుద్ధమే

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జనగామ జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షలు నేటితో 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు ఎం.ఎస్.పి. పార్టీ టౌన్ ఇంచార్జి గువ్వల రవి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎం.ఆర్.పి.ఎస్. జనగామ జిల్లా కో-కన్వీనర్ ఇనుముల అనిల్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ ద్వారానే మాదిగ మాదిగ ఉపకులాలకు భవిష్యత్తు ఉంటదని, దశాబ్దాల కాలంగా ఉమ్మడి రిజర్వేషన్ల వలన ఎస్సీలలోని 60 కులాలకు అందవలసిన రిజర్వేషన్ల ఫలాలు ఏకపక్షంగా ఒక కులమే దోపిడీ చేసిందని, అందరికీ రావలసిన న్యాయబద్ధమైన వాటా అందాలంటే వర్గీకరణ జరగాల్సిందేనని అన్నారు. న్యాయమైన హక్కు కోసం 28 ఏళ్లుగా మాదిగ జాతి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటాలు కొనసాగిస్తుందని, అన్ని రాజకీయ పక్షాలు అనుకూలంగా ఉన్న కేంద్ర ప్రభుత్వంపై ఒక పైసా కూడా భారం పడకున్నా వారు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో బిజెపి మాదిగల్ని నమ్మించి మోసం చేస్తుందని మండిపడ్డారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని ఇచ్చిన మాటకు కట్టుబడాలని డిమాండ్ చేశారు. మాదిగ, మాదిగ ఉప కులాల ప్రధాన ఆకాంక్షైన వర్గీకరణ విషయంలో కాలయాపన చేయకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని 28 ఏళ్ల సుదీర్ఘ వర్గీకరణ పోరాటానికి న్యాయమైన ముగింపునివ్వాలని ఆయన కోరారు. వర్గీకరణ సాధన కోసం మాదిగ జాతిని మొత్తం ఏకం చేసి పోరాటాలను ఉధృతం



చేస్తామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. పార్టీ నాయకులు కోమగాళ్ల కృష్ణ మాదిగ, వి.హెచ్.పి.ఎస్ నాయకులు బిర్రు నగేష్ మాదిగ, సోంరాజు, నరేష్ ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు పాలమకుల సంతోష్, గౌతమ్, విగ్నేష్, శ్రావణ్, ప్రశాంత్, శ్రావణ్ కుమార్ వంశీ, కార్తీక్, వినయ్, ఎం.ఎస్.ఎఫ్ నాయకులు సందీప్, శ్రీధర్, అనిల్, సుభాష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి గుడి నిర్మాణానికి లక్షా యాభై వేల విరాళం

### ములుకనూర్ వాసి దొండ పోచయ్య దాతృత్వం

**భీమదేవరపల్లి ఆగస్ట్ 01 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూరులో యాదవ కులస్తుల కులదైవం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం గత కొద్ది రోజుల నుండి నిర్మాణం పూర్తి కాక వెలవెలబోయింది. సోమవారం యాదవ కులస్థులు సమావేశమై గుడి నిర్మాణంపై చర్చించారు. ములుకనూర్ గ్రామానికి చెందిన దొండ పోచయ్య ముందుకు వచ్చి రూ. 1,50,000 (లక్షా యాభై వేల రూపాయలను) గుడి నిర్మాణంకు విరాళం ప్రకటించారు. అనంతరం యాదవ కులస్తులందరు గుడి పూర్తి నిర్మాణంకై సహకరిస్తామని ఒక తాటిపైకి వచ్చారు. కులదైవము మల్లికార్జునస్వామి గుడి పునః ప్రారంభం పట్ల యాదవులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆగస్ట్ మూడున పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభిస్తామని కుల పెద్దలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, గుడి నిర్మాణం దాదాపు ఆరు లక్షల రూపాయల వ్యయం కానుందని, దాతలు ముందుకు వచ్చి దైవకార్యంలో పాలుపంచు కో కోరారు. ఈ కార్యక్రమంలో దొంగల కొమురయ్య, జక్కుల ఐలయ్య, దొండ ఐలయ్య, జక్కుల ఎల్లస్వామి, ఆదరి రవీందర్, జక్కుల రాజయ్య, కూకట్ల రాజయ్య, జక్కుల



రాజు, దొండ రవీందర్, బర్మ రవీందర్, దొంగల చిన్న వెంకటరాజం, గిరబోయిన కొమరయ్య, దొండ శ్రీనివాస్, రాధారపు ఉదయ్, దొంగల రాణా ప్రతాప్, జక్కుల నాగరాజు, జక్కుల రమేష్, కూకట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మాధిగ లను మోసం చేస్తే బీజేపీపై తిరుగుబాటే

**జగిత్యాల ఆగస్టు 01 (ప్రజామంటలు):** 100 రోజుల్లో ఎస్సి వర్గికరణ చేస్తామని ప్రకటించిన బిజెపి ప్రభుత్వం ఎస్సిలను మోసగించిందని ఇక బీజేపీపై తిరుగుబాటు తప్పదని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం అన్నారు. వర్గికరణ సాధనకై ఆర్డీవో ఆఫీస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష 11 వ రోజుకు చేరింది. ఈ దీక్షలకు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, బతికేపెల్లి సర్పంచ్ తాటిపార్టీ శోభారాణి, ముదిరాజ్ సంఘ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు తిరుపతిరెడ్డి, చెరుకు సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ, రైతు యువ విభాగం జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, రైతు జిల్లా నాయకులు మల్లేష్ యాదవ్ లు సంఘీభావం తెలిపారు. పార్లమెంటులో వర్గికరణ బిల్లు తెచ్చి బిజెపి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని దూమాల గంగారాం సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ, యువసేన జిల్లా అధ్యక్షులు బొల్లే అనిల్ మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షులు చెట్టుపల్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు దూమల గంగాధర్, బాపురపు నర్సయ్య, శ్రీరాం అంజయ్య, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ దీకొండ మహేందర్ మాదిగ, మండల ఇంచార్జ్ లు ముల్కల



శ్రీనివాస్ మాదిగ, నిగా భూమేష్, రాము, నాయకులు జాన్, మధుసూదన్, లక్ష్మణ్, గంగాధర్, ఎనగందుల మోహన్, శ్రీరాం వేణు, నలువాల వినోద్ తదితరులు ఉన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్ట్ ట్రయల్ రన్....

### భగ్గుమన్న భూ నిర్వాసితులు...

**హుస్నాబాద్ ఆగస్టు 01 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని గౌరవెల్లి ప్రాజెక్టు ట్రయల్ రన్ చేయడంపై భూ నిర్వాసితులు మండిపడ్డారు. ఎమ్మెల్యే సతీష్ బాబుని గెలిపించుకున్నందుకు గౌరవెల్లి భూనిర్వాసితులు తమ చెప్పులతో తామే కొట్టుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ట్రయల్ రన్ కి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ ట్రయల్ రన్ వలన నియోజకవర్గ ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదనీ నిర్వాసితులు తెలిపారు. ప్రాజెక్ట్ చుట్టూ కాలువలు తవ్వకుండా, కట్ట పనులు మొత్తం పూర్తి చేయకుండానే నియోజకవర్గ ప్రజలకు ఏ విధంగా లబ్ధిచేకూరుతుందో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని నిర్వాసితులు కోరారు. నిర్వాసితులకు రావాల్సిన ప్రతి రూపాయి పరిహారం అందాకే ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు నీళ్లు అందించాలని నిర్వాసితులు కోరారు. ఇటు పరిహారాలు ఇవ్వకుండా నిర్వాసితులను, అటు నీళు ఇవ్వకుండా నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తూ ఎమ్మెల్యే పబ్బం గడుపుతున్నాడని నిర్వాసితులు వాపోయారు. భూముల పరిహారం ఇవ్వకుండా ఇండ్ల డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ప్రభుత్వం పై మండి పడ్డారు. ఎస్టీలకు సుమారు 200 మందికి ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ఇప్పించడం చేతకాక ఎమ్మెల్యే దొంగతనంగా మోటార్లు ఆన్ చేసి ట్రయల్ రన్ చేయడం సిగ్గుచేటు అన్నారు.



గౌరవెల్లి ప్రాజెక్టు ముంపు గ్రామాలైన గుడాటిపల్లి, తెనుగు పల్లి, మద్దెలపల్లి, సోమాజి తండా, జాలు భాయ్ తండా, సేవియా నాయక్ తండ, తిరుమల్ తండా, బొందియా నాయక్ తండాలలో నివసిస్తున్న సుమారు 900 కుటుంబాలను 2500 మంది నిర్వాసితులను ఓట్లు వేసి గెలిపించుకున్నది ఇందుకేనా అని ప్రశ్నించారు. పూర్తి పరిహారాలు అందేవరకు తమ నిరసనలు కొనసాగుతాయనీ నిర్వాసితులు తెలిపారు.

## లొత్తునూరు నివాసికి గత నెల 27 న రోడ్డు ప్రమాదం

### కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

**గొల్లపల్లి ఆగస్టు 01 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండలంలోని లొత్తునూరు గ్రామానికి చెందిన కొప్పు చంద్రయ్య సంవత్సరాలు 68 అనే వృద్ధుడు గత నెల 27 రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు.



ఎస్సై దత్తాద్రి తెలిపిన వివరాల ప్రకారం చంద్రయ్య పెగడపల్లి మండలంలోని తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మండలంలోని రంగధాముని పల్లె రెవెన్యూ శివారులో రోడ్డు పక్కన ఉన్న గుంతలో తన మోపాడు ప్రమాదవశాత్తు అదుపుతప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో చంద్రయ్య కలను తీవ్రంగా గాయాలు కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్స చేయిస్తున్నారు. ఐదు రోజుల అనంతరం పరిస్థితి విషమించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య సుగుణ ఇచ్చిన ప్రియ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## తల్లి పాలే బిడ్డకు మొదటి టీకా..

**జగిత్యాల ఆగస్టు 01 (ప్రజామంటలు):** తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా గా పనిచేసి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని జగిత్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి అన్నారు. జగిత్యాల పట్టణంలోని సుతారిపేట అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఎల్. రాణి పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యత ను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1



నుండి 7 వరకు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లి పాలు పట్టించడం ద్వారా మొదటి టీకా ప్రారంభమవుతుందన్నారు. పుట్టిన పసిపిల్లలకు శక్తితో పాటు. శారీరక అనారోగ్య సమస్యలు, మానసిక పరమైన సమస్యలను తల్లిపాలు పట్టడం వల్ల దరి చేరవని చెప్పారు. పిల్లలకు తల్లిపాలు పట్టడం వల్ల రోగ నిరోధక శక్తి పెంపొందుతోందని, బిడ్డకు ఆరు నెలలు నిండేవరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం ఇవ్వటం ప్రారంబించాలని తెలిపారు. పాలిచ్చే తల్లులు కూడా అధికంగా బరువు పెరగకుండా ఉంటారని, పిల్లలకు పాలిచ్చిన వారిలో రొమ్ము క్యాన్సర్ల ముప్పు,డిప్రెషన్ సమస్య తగ్గుతుందన్నారు. పాలు ఇవ్వటం వలన పిల్లలకే కాకుండా తల్లులకు కూడ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు సంఘీభావంగా యువజన కాంగ్రెస్ వంటా - వార్పు

**భీమదేవరపల్లి ఆగస్ట్ 01 (ప్రజామంటలు):** తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో కొనసాగుతున్న వీఆర్ఏల నిరవధిక సమ్మెకు మద్దతుగా యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు చిదురాల సురేష్ అధ్వర్యంలో వంటా




- వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రేపల్లి రంగనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ూ%. సీఎం కేసీఆర్ శాసన సభలో వీఆర్ఏలకు పే స్కేల్ జిఓ అమలు చేస్తానని, అర్హులైన వారికి ప్రమోషన్ ఇస్తానని, 55 ఏండ్ల పైబడిన స్థానంలో వారి వారసులకు ఉద్యోగం కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా విఆర్ఏలకు సీఎం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వంటా-వార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉసకోయిల ప్రకాష్, నేతుల మోహన్, ఐలు, షకీల్ పాషా, రాకేష్, గణేష్, రాజు, శ్రీకాంత్, అబ్బాస్, ప్రకాష్, శేఖర్, గణేష్, రాకేష్, ప్రకాష్, రాజు తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడే జిల్లా సర్పంచ్ లకు జీవ వైవిధ్య యాజమాన్యం పై అవగాహన

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆగస్ట్ 2న జిల్లాలోని సర్పంచ్ లకు జీవ



వైవిధ్య యాజమాన్యంపై ఒక్క రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ జిల్లా చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి తెలిపారు. సోమవారం జనగామలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 2వ తేదీ మంగళవారం 11:00 గం. కు క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగే కార్యక్రమంలో పంచాయితి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరౌతున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచ్, ఎం.పి.పి, జడ్.పి.టి.సి, ఎం.పి.డి.వో లు పాల్గొంటారని ఆయన తెలిపారు.



విఆర్ఏ ల సమ్మెకు జిల్లా మద్దతు తెలిపిన కరీంనగర్ కాంగ్రెస్ మాజీ ఎంపీ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్



మానవతా దృక్పథంతో పెంబర్తి గ్రామానికి చెందిన కీర్తిశేషులు మద్దెల లక్ష్మీ ప్రసన్న 2 వ వర్ధంతి సందర్భంగా జనగామ వర్ధన్ అనాథ ఆశ్రమంలో పిల్లల ఆహారం కొరకు రైస్ బాగ్ అందజేసిన మద్దెల నరేష్. పాల్గొన్న జోగు భాస్కర్, కర్రె రాజశేఖర్, నరేంద్ర పవన్, హరీష్, సాయిరాం, రంజిత్, శివ, గుజ్జుల నాలిన్, రోహిత్, శ్రీధర్, నామాల సిద్ధులు గౌడ్, మను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్.

## భూమి దక్కదని బెంగ తో గీత కార్మికుడి మృతి

**హన్మకొండ జిల్లా ఆగస్టు 01 (ప్రజామంటలు):** భూమి దక్కదని బెంగ తో గీత కార్మికుడి మృతి వారం రాత్రి జరిగింది. గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.... ఆరెపల్లికి చెందిన పొగాకు మహేందర్ (45) గీత కార్మికుడు. ఆయనకు వరంగల్ ప్రధాన రహదారి పక్కనే వారసత్వంగా వచ్చిన 17 గుంటల ఖరీదైన భూమి ఉంది. ధరణి వెబ్సైట్లో అది అదే గ్రామానికి చెందిన నలుగురు అధికార పార్టీ నేతల పేరు మీద నమోదైంది. మహేందర్ ఏడాది కాలంగా తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయం, పోలీసు స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోదు. ఈ క్రమంలో బెంగతో ఆయన ఆరోగ్యం క్షీణించగా కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లిన ఆయన శుక్రవారం రాత్రి కన్నుమూశారు. మహేందర్ కు కుమార్తెలు వర్షిత (16), హిమశ్రీ (10), భార్య సునీత ఉన్నారు. నాయకులు, అధికారులు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## 5 మిలియన్ లీటర్ల వ్యర్థాల శుద్ధి చేసే విధంగా ప్లాంటు నిర్మాణం

**హన్మకొండ ఆగస్టు 01 (ప్రజామంటలు):** వరంగల్ జిల్లాల్లోని జలవనరులను కలుషితం చేయకుండా ఉండేందుకుగాను భారీ పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను భారీ స్థాయిలో రోజుకు 5 మిలియన్ లీటర్ల వ్యర్థాల శుద్ధి చేసే విధంగా ప్లాంటును టీఎస్ఐఐసీ నిర్మించనుంది. దీంతో మెగా టెక్స్టైల్ పార్కు నుంచి ఒక్క చుక్క కూడా ద్రవ వ్యర్థం కూడా బయటకు రాకుండా ఈ ప్లాంటు ఉపయోగపడుతుందని టీఎస్ఐఐసీ తెలిపింది. జీరో లిక్విడ్ పద్ధతిలో మెగా టెక్స్టైల్ పార్కు ను పూర్తి పర్యావరణ హితంగా అభివృద్ధి చేస్తున్నట్లు టీఎస్ఐఐసీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. మెగా టెక్స్టైల్ పార్కులో ఏర్పాటు చేయనున్న ద్రవ వ్యర్థాల ప్లాంటుకు అవసరమైన పెట్టుబడిని పార్కులో పరిశ్రమలు నెలకొల్పిన కంపెనీలే ఈక్విటీ రూపంలో పెడతాయని టీఎస్ఐఐసీ తెలిపింది. ఇప్పటికే పార్కులోని 60 శాతం ప్లాట్లను టీఎస్ఐఐసీ పలు కంపెనీలకు కేటాయించింది.

## పాప మానసిక వికలాంగురాలు పీక పిసికి చంపిన తల్లి

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో సోమవారం జరిగిన స్కాచింగ్ కేసు కొత్తమలుపు తిరిగింది. పాప తల్లి ప్రసన్న పోలీసులకు పొంతన లేని సమాదానము చెప్పడంతో కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు. తల్లి ప్రసన్న పై జనగామ పోలీసులు కేసు నమోదు చేశారు. పాప మానసిక వికలాంగురాలు కావడంతో తల్లే పీక పిసికి చంపి సంపు లో వేసినట్లు పోలీసుల విచారణలో తెలినట్లు సమాచారం.



## పోచమ్మ ఆలయంలో బోనాల జాతర

**సికింద్రాబాద్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ అడ్డగుట్ట చంద్రశేఖర్ నగర్ లోని పోచమ్మ ఆలయంలో బోనాల జాతర కన్నుల పండువగా జరిగింది. వందలాది మంది మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకొని ఊరేగింపుగా వచ్చి, అమ్మవార్లకు బోనాలు సమర్పించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దాడిగా సందీప్ రాజు, అడ్డగుట్ట డివిజన్ ప్రెసిడెంట్ గంట రాజు సాగర్ లు అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిని ఆలయ పండితులు అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందచేసి, అమ్మవారి ఆశీర్వచనాలు చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ హైదరాబాద్ జాయింట్ కన్వీనర్ భూపతి హరి, నాయకులు శ్యామ్, చిన్న, వేణు, నరిన్, బాలు, పంకజ్, ఈశ్వర్ ముదిరాజ్, సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



**బీసీ హక్కుల సాధన సమితి ప్రథమ మహాసభ జనగామలో జరిగిన సభలలో మొత్తం 21 మందితో నూతన కమీటీ ఏకగ్రీవంగా ఎన్నిక. జిల్లా అధ్యక్షుడుగా మంగళంపల్లి జనార్దన్, కార్యదర్శిగా దర్శనం వెంకటేష్ ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయబండి రంగాచారి ప్రకటన.**





**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లిలో అర్ధరాత్రి ఓ వ్యక్తి ని హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు. చికిత్స కోసం హైదరాబాదులోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి. మృతుడు కామారెడ్డి జిల్లా దోమకొండ మాజీ జెడ్పిటిసి మన్నే నర్సింహులు (48) గా గుర్తింపు, దర్యాప్తు చేస్తున్న పోలీసులు.**



**లయన్స్ క్లబ్, ధర్మపురి ఆద్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగనవాడి కేంద్రంలో 4 గురు తల్లీ బిడ్డలకు తల్లిపాల గురించి డా. ఇందారపు రామకృష్ణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి, పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ చుక్క భీమరాజు, లయన్ జక్కు రవీందర్, అంగనవాడి టీచర్ శ్రీమతి, మాధవి, లత పాల్గొన్నారు.**



**ధర్మపురి, గంపల వార్డ్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాజు రమ-సత్తన్నల కూతురు ప్రవళిక వివాహానికి, తమ వంతు సహాయంగా డీసీఎంఎస్ ఛైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి 10,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. వెంట ఉన్న మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న**

## భూ కబ్జాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

**హన్మకొండ ఆగస్టు 01 (ప్రజా మంటలు):** హన్మకొండ పోలీసులు శనివారం కేయూ రాత్రి భూ కబ్జా ఆరోపణ ల్లో 6 గురిని అరెస్ట్ చేశారు. ఎస్పై బండారి సంపత్ కథనం ప్రకారం.. ఓదెలకు చెందిన ముద్దసాని వేణుగోపాల్ నయీంగ్యాంగ్ సభ్యుడిగా పనిచేసిన ఇతను మంచిర్యాలకు చెందిన ఏఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంపత్కుమార్ సాయంతో ఓ గ్యాంగ్ ఏర్పాటు చేశాడు. మొగుళ్లపల్లికి చెందిన మాజీ ఎంపీపీ మల్లన్న, క్రాంతికుమార్ వీరికి తోడయ్యాడు. పలివేల్పుల క్రాస్ వద్ద పోలీసులు నాకా బందీ నిర్వహించారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఫార్చునర్ కారులో జరిపిన తనిఖీల్లో.. తల్వార్లు, డమ్మీ పిస్టల్ను గుర్తించారు. దీంతో... వారిని విచారించగా భూకబ్జాల బాగోతాన్ని బయటపెట్టారు. ఈ ముఠాలోని ఆరుగురిని అరెస్టు చేశామని, ప్రధాన నిందితులు వేణుగోపాల్, సంపత్ కుమార్, మల్లన్న, క్రాంతికుమార్ కోసం గాలిస్తున్నట్లు ఎస్పై వివరించారు.

## కేంద్రం పై కందం తొక్కుతున్న పోస్టల్ ఉద్యోగులు

**హైదరాబాద్ లో పెద్ద ఎత్తున ర్యాలీ, ధర్నా**

**హైదరాబాద్ 01 ఆగస్ట్ (ప్రజామంటలు):** కేంద్ర బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు, పోస్టల్ శాఖను ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణకు దేశ వ్యాప్తంగా పోస్టల్ ఉద్యోగులు, ఉద్యోగ యూనియన్లు కదంతొక్కుతున్నాయి. ఆగస్టు 10 తేదిన ఒకరోజు సమ్మె కు పోస్టల్ ఉద్యోగ సంఘాల పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా పోస్టల్ ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం హైదరాబాద్ లో డాక్ సదన్ ఆవరణలో ధర్నాచేస్తు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్, ఫేడరేషన్ ఆఫ్ నేషనల్ పోస్టల్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ -జిడిఎస్, పోస్టల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ తదితర సంఘాలు కలిసి పోస్టల్ కౌన్సిల్ ఆఫ్ ఆక్షన్ పోస్టల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ కౌన్సిల్ గా ఏర్పడి జాతీయ స్థాయిలో దేశ వ్యాప్తంగా సమ్మెకు పిలుపు నిచ్చి ఉద్యోగులు ప్రతి ఒక్కరూ సమ్మె విజయ వంతం చేయాలని జాతీయ నాయకులు కోరారు. ఈ మేరకు ఈ రోజు తెలంగాణా సర్కిల్ యూనియన్ నాయకులు ఎ. శ్రావణ్ కుమార్, రామ్ కుమార్, మధుసూదన్, సిరాజుద్దీన్, ఎం.దాస్. రెడ్డి, రిటైర్డ్ పోస్టల్ నాయకులు తదితరలు, అలాగే పోస్టల్ సిబ్బంది డాక్ సదన్ చేరుకుని నిరస కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే యూనియన్ నాయకులు సిబ్బంది హైదరాబాద్ నిజాం కళాశాల నుంచి డాక్ సదన్ కార్యాలయం వరకు యూనియన్ జెండాలు చేతబూని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వర్షం పడుతున్నప్పుటికి మొత్తం మీద ప్రశాంత వాతావరణంలో ఆయ









కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించగా, ఈ నెల 10 వ తేదీన జరుగనున్న ఒక రోజు సమ్మెను విజయవంతం చేయాలని రాష్ట్ర పోస్టల్ జాయింట్ యాక్షన్ కమిటీ నేత ఎం. శ్రావణ్ కుమార్ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

## కన్నుల పండువగా రేణుక ఎల్లమ్మ బోనాల జాతర

- ఫలహారబండి ఊరేగింపు
- వందలాది మంది భక్తుల రాక

**సికింద్రాబాద్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు):** పద్మారావునగర్ శ్రీ సాయి బాబా ఆలయ సమీపంలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం బోనాల జాతరలోని భాగమైన అమ్మవారి ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. వందలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకొని ఫలహార బండి ఊరేగింపు లో పాల్గొన్నారు. ఆలయం నుంచి బయలు దేరిన ఫలహార బండి పార్సిగుట్ట దారిలోని ఎల్లమ్మ టెంపుల్ వరకు ఊరేగింపుగా వెళ్ళి వచ్చారు. విజయవాడ కు చెందిన విశేష వేషాదారణ ట్రూప్ నిర్వహించిన విన్యాసాలు దారి వెంట అందరిని ఆకట్టుకున్నాయి. పోతరాజుల నృత్యాలు, మహిళలు బోనాల ఊరేగింపుతో పద్మారావునగర్ అధ్యాత్మిక శోభను సంతరించుకొంది. ఎల్ఈడీ లైటింగ్ తో వివిద రకాల రూపాలతో నిర్వహించిన ఊరేగింపు ఆద్యంతం కన్నుల పండువగా కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సోదరులు తలసాని రవీందర్ యాదవ్ ( స్కైలాబ్ యాదవ్), ఫైర్ బ్రాండ్ నేత అంబర్ పేట శంకరన్న, ఇంటిలిజెన్స్ పోలీస్ ఎస్పీ బత్తిన సాయిశ్రీ లు ఈసందర్బంగా అమ్మవార్లను దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. ఉత్సవ ఆర్గనైజర్స్ ఎం.సాయిరామ్ చారి, ఎం.హరిచారిలు అమ్మవారి శేషవస్త్రంతో వీరిని సత్కరించి, తీర్థప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో టీ.ఆర్.ఎస్. మాజీ కార్పొరేటర్ ఏసూరి మహేశ్ సావిత్రి, డివిజన్ తెరాస ప్రెసిడెంట్ ఎల్. వెంకటేశన్ రాజు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ముక్కా శ్రీనివాస్, మన్నె సుధాకర్ రెడ్డి, రామకృష్ణచారి, నర్సింహాచారి, చెన్నయ్య చారి,





హనుమంతరావు, మహేందర్ గౌడ్, హమాలిబస్తీ నరేశ్, పి. నర్సింగ్ రావు, గబ్బర్ సింగ్ టీం మెంబర్స్, మహంకాళి సీఐ కావేటి శ్రీనివాస్, చిలకలగూడ ఎస్.ఐ. రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మల ఎగుమతి గణనీయంగా పెరిగింది

**మన్ కీ బాత్ లో ప్రధానమంత్రి**

**పద్మారావునగర్ లో బీజేపీ నేతల సమావేశం**

**సికింద్రాబాద్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు):** ప్రధాన మంత్రి నరేంద్ర



మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని పద్మారావునగర్ లో ఆదివారం భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆలకించారు. ప్రతి నెలా చివరి ఆదివారం ఉదయం 11 నుంచి 11.30 వరకు అరగంట పాటు ప్రధాని నరేంద్ర మోడీ జాతీనుద్దేశించి ప్రసంగించే కార్యక్రమాన్ని బన్సీలాల్ పేట డివిజన్ పార్టీ నేతలంతా ఒక చోట సమావేశమై ప్రత్యేకంగా స్పీకర్లు ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా వింటున్నట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నాటి మన్ కీ బాత్ లో ప్రధాని అనేక అంశాలపై మాట్లాడారని, మేడారం, తదితర జాతరలు, మన సంస్కృతికి ప్రతీకలని, , బొమ్మల తయారీ దేశంలో గణనీయంగా పెరిగిందని, గతంలో కన్నా ప్రస్తుతం విదేశాల నుంచి బొమ్మల దిగుమతి బాగా తగ్గి, మన నుంచి విదేశాలకు ఎగుమతి పెరిగిందని ప్రధాని తమ ప్రసంగంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ ఉమేశ్ ఖండేల్వాల్, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా వైస్ ప్రెసిడెంట్ హరినాథ్ నాయీ, జనరల్ సెక్రటరీ సీకే.శంకర్, నాయకులు రవి టెంగ్లికర్, అమర్ నాథ్, దిలారి లక్ష్మీ, రాధిక దేశ్ పాండే, కిషన్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని పనుల వల్ల ప్రజాధనం నీళ్ళ పాలు

**ప్రజావాణీ లో ఫిర్యాదు**

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** జనగామ మండలం చీటకోడూర్ రిజర్వాయర్ కింద యశ్వంతపురం వాగు మీద నిర్మిస్తున్న నాలుగు చెక్ డాం లలో ఫేస్ 2 చెక్ డ్యాం సైడ్ కట్ట గతం లో కొట్టుకుపోయిందని, ఇటీవల కురిసిన వర్షాలకు ఫేస్ 3 చెక్ డ్యాం సైడ్ కట్ట కూడా తెగిపోవడం జరిగిందని ప్రజావాణీ లో తెలంగాణ నవ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యాసారపు కర్ణాకర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జనగామ ఎమ్మెల్యే నిర్మాణం ప్రారంభించే సమయంలో యశ్వంతపురం గ్రామంలో మాజీ సర్పంచ్ దళిత మహిళ కోర్టులో కేసు వేసిందని, కేసు వెనుక తీసుకోవాలని కింద పడుకొని బొర్రడం జరిగిందని, ఇప్పుడు బినామీ కాంట్రాక్టర్ లు



చేస్తున్న నాణ్యత లేని పనుల వల్ల ప్రజాధనం నీళ్ళ పాలు అవుతున్నదని అన్నారు. తెగిపోయిన చెక్ డ్యాం సైడ్ కట్ట దగ్గర అడ్డం పడుకొని నిరసన తెలపాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు చెక్ డ్యాం ల నిర్మాణం మీద కమిటీ వేసి విచారణ జరిపి సంబందించిన అధికారులు, నాణ్యత విభాగం అధికారుల మీద చర్యలు తీసుకొని కాంట్రాక్టర్ ల ను బ్లాక్ లిస్ట్ లో పెట్టి ప్రజా ధనాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు.

## కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**జనగామ ఆగస్టు1 (ప్రజామంటలు):** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలు ఆగస్టు 7, 8, 9 తేదీలలో సంగారెడ్డిలో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్ కోరారు. సోమవారం జనగామ పట్టణంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ పాల్గొని మాట్లాడుతూ కుల వ్యవస్థ లేని సమాజం కోసం ఎందరో మహనీయులు ఎంతో కృషి చేశారని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. సామాజిక అంశాల పట్ల కెవిపిఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోటి దేవదానం, ఉపాధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య గడ్డం యాదగిరి, జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, నాయకులు బిశపాక విష్ణు, గడ్డం చంద్రకళ పాల్గొన్నారు.





**జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జనగామ పట్టణం, జనగామ మండలానికి చెందిన 30 మంది కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి**

## విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలి

**మండల ప్రత్యేక అధికారి సాయి బాబా**

**గొల్లపల్లి ఆగస్టు 01 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో విద్యార్థులను మేమ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి సాయిబాబా కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మను సూచించారు. సోమవారం గొల్లపల్లి కేజీబీవీ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పారిశుధ్యమును విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించి విద్యార్థులతో కలిసి సంక్షిప్త భోజనం చేశారు. సీజనల్ వ్యాధుల ప్రబలకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని వసతి గృహంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇది ఇలా ఉండగా కేజీబీవీ పాఠశాల బీసీడీవో అనుపమ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల రిజిస్టర్లు వసతి గృహ రికార్డు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి సాయిబాబా ఎంపీడీవో జనార్ధన్, రమేష్, సెక్టోరియల్ అధికారి రాజేష్, పద్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## డెంగ్యూ జ్వరం తో పాప మృతి

**తరిగొప్పుల ఆగస్టు 01 (ప్రజామంటలు):** డెంగ్యూ జ్వరంతో 8 సంవత్సరాల పాప మృతి చెందింది. నర్సాపూర్ గ్రామానికి చెందిన బెల్లం కనుకయ్య కుమార్తె రక్షిత జ్వరంతో బాధపడుతూ వరంగల్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందింది. వైరల్ ఫీవర్స్ వ్యాపిస్తున్న నేపథ్యంలో వైద్య అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రతీ గ్రామంలో ప్రజలకు తగు సూచనలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



## బడి పిల్లల్లో దేశభక్తి, భారతీయతాభావం పెంపోదించాలి

**కలిసికట్టుగా కృషి చేయాలన్న తపస్**

**రాయికల్ ఆగస్ట్ 01 (ప్రజామంటలు):** బడి పిల్లల్లో దేశభక్తి భారతీయతాభావం పెంపోదించడానికి ఉపాధ్యాయులందరం



కలిసికట్టుగా కృషి చేయాలని తపస్ జగిత్యాల జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వర శర్మ కోరారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా సోమవారం రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. భారతమాత చిత్రపటాన్ని పాఠశాలలకు అందించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కెర శేఖర్ మాడల్ స్కూల్ ఉపాధ్యాయులు రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, ఎ. రమేశ్, వి.మధు, యన్. నాగరాజు, వి. సంపత్ కుమార్, శాంతాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మూడో ప్రజా సంగ్రామ యాత్రకై సన్నాహక సమావేశం

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి



సంజయ్ మూడో ప్రజా సంగ్రామ యాత్ర యాదాద్రి నుంచి ప్రారంభమయ్యే యాత్ర కోసం సన్నాహక సమావేశం జనగామ జూబ్లీ గార్డెన్ లో పవన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా యాత్ర ప్రముఖ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ.... రేపటి బండి సంజయ్ యాత్ర భారీ ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని సూచించారు. వెయ్యి మంది తోటి జనగామ నుండి తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి జనగామ నియోజకవర్గ యాత్ర ఇన్చార్జి వెంకటరమణి జిల్లా ఇన్ చార్జ్ పాపారావు, రాష్ట్ర నాయకులు కెవిఎల్ఎన్ రెడ్డి, ఉడుగుల రమేష్ మహంకాళి హరిచంద్రగుప్త, జిల్లా నాయకులు శివరాజ్ యాదవ్, సౌడ రమేష్, దేవర ఎల్లయ్య, పెద్దోజు జగదీష్, క్రాంతి కుమార్, సంపత్ కుమార్, సందీప్, సముద్రాల కార్తీక్, కోట వినోద్, బింగి రమేష్, బల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 75 రోజుల పాటు స్వాతంత్ర్య ఉత్సవాలు

**జనగామ ఆగస్టు 01 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య భారత్ ఏర్పడి 75



సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనగామ జిల్లాలో వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ్ర ప్రవీణ్ ఆధ్వర్యంలో 75 రోజుల పాటు స్వాతంత్ర్య ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతీ విద్యార్థికి స్వాతంత్ర్య పోరాట త్యాగాలను, స్వాతంత్ర్య సమర యోధుల జీవితాలను, స్వాతంత్ర్య భారత్ లో విద్యార్థి పాత్ర అంశాలను వివరిస్తారు. నేటి నుండి అక్టోబర్ 2 వరకు ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నామని వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ్ర ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ ను జనగామ జిల్లా కేంద్రంలోని ఏకశిల హై స్కూల్ లో కల్నల్ డాక్టర్ బిక్షపతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో గొప్ప వ్యక్తి ఎవరు అని ప్రశ్నించగా ఒక విద్యార్థి సైనికుడిని, మరొకరు రైతు అని, మరొకరు టీచర్ అని చెప్పడం ఎంతో అనందనియమని కల్నల్ బిక్షపతి అన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ ఎఫ్ నాయకులు భింగి కార్తిక్, నరేష్ పాల్గొన్నారు.



**గ్రీన్ జనగాం ఆధ్వర్యం లో ఎన్.ఆర్.ఐ. దంపతులు గుడాల భూమయ్య కుమారుడు గుడాల శ్రీధర్ సుహాసిని దంపతులు అతిధి గురుకులం (మాతృ దర్శన్ ట్రస్ట్) లో మొక్కలు నాటి అన్నదానం నిర్వహించారు. పాల్గొన్న గ్రీన్ జనగామ అధ్యక్షులు కాసాల సంతోష్ కుమార్, ఇంచార్జి నాగబండి శ్రీనివాస్, గుండా శ్రీకాంత్, రామిని కుమార్, సోమరాజు చందా సతీష్ లగిశెట్టి విజయ్.**

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com